17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
బుధవారం | 13 డిసెంబరు 2023 | పేజీలు 12



ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితురాలి కోడలు

## పేదల పక్షాన నిలబడితే దౌర్జన్యమా?

ఎంతో కష్టపడి కట్టుకున్న ఇళ్లను కూల్చడం న్యాయమా ?
కుల సంఘాలను అడ్డం పెట్టుకొని బాధితురాలను బెదిరిస్తే సహించేది లేదు
బాధితురాలికి న్యాయం జరిగేంతవరకు అండగా నిలుస్తాం.1

మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ భర్త 23వ వార్డు ఇంచార్జ్ జమీల్ ఆవేదన

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** నిరుపేద కుటుంబానికి చెందిన ఒక మహిళ ఎంతో కష్టపడి కట్టుకున్న ఇళ్లను రెండుసార్లు గూర్చి ఆమెపై దౌర్జన్యానికి దిగుతూ ఎక్కడో ఉన్నటువంటి పట్టాను ఇక్కడిదే అని చెబుతూ బాధితురాలిని భయభ్రాంతులకు చేయడమే కాకుండా బాధితురాలికి అండగా నిలబడినందుకు నేను దౌర్జన్యం చేస్తున్నానంటూ నాపై ఆరోపణ చేయడం ఎంతవరకు న్యాయమని మున్సిపల్ వైస్ చైర్పర్సన్ భర్త 23వ వార్డు ఇన్చార్జ్ జమీల్ ఆరోపించారు. ఒక దినపత్రికలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ భర్త జమీల్ దౌర్జన్యమని ఆయన సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతకల్ పట్టణంలోని హనుమేష్ నగర్ కు చెందిన రసూల్‌బి అనే మహిళకు 2008సంవత్సరములు రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో సర్వే నెంబరు 77 7 నాలుగు సి లో ప్లాట్ నెంబరు 58కి సంబంధించి ప్రభుత్వం పట్టా ఇచ్చినట్లు రసూల్ బి కోడలు తెలిపారు. ప్రభుత్వం గుర్తించి పట్టా ఇవ్వడంతో కాలనీవాసులతో ఎంతోమందితో అప్పులు చేసి ఎత్తు కష్టపడి ఇంటిని నిర్మించుకున్నట్లు చెప్పారు దాన్ని గుంతకల్లుకు చెందిన లక్ష్మీదేవి అనే మహిళ మరియు కొందరు

04 పేజీలో

## ఐదేళ్ల టీడీపీ పాలనలో చేసింది శూన్యం

- ఎన్నికలొస్తున్నాయని ప్రతిపక్ష నేతలు కల్లిబొల్లి మాటలు చెబుతున్నారు
- మీ సంక్షేమం గురించి ఆలోచించే ముఖ్యమంత్రి జగన్ మాత్రమే
- వైసీపీ అధికారంలోకి వచ్చాకే అనంత నియోజకవర్గ అభివృద్ధి
- డ్వాక్రా సంఘాలను నిండాముంచిన ఘనుడు చంద్రబాబు
- గతానికీ, ఇప్పటికీ తేడాను ప్రజలు గమనించాలి
- 'వై ఏపీ నీడ్స్ జగన్'లో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

## రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గంలో అభివృద్ధి శరవేగంగా సాగిందని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రజల సహకారంతో రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** మంగళవారం సాయంత్రం నగరంలోని 62వ సచివాలయం పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి బోర్డులతో పాటు వైసీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు టీడీపీ అధికారంలో ఉందని

04



## 500 అడుగుల జాతీయ పతాకంతో శాంతి ర్యాలి

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** మత సామరస్యానికి ప్రతీకగా నిలిచి, దక్షిణ భారతదేశంలోనే సుప్రసిద్ధిగాంచిన హజరత్ బాబా ఫక్రొద్దీన్ దర్గా 751వ ఉరుసు మహోత్సవం సందర్భంగా మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి నేషనల్ ఇంటిగ్రేషన్ పీస్ జాతీయ సమైక్యతా ర్యాలీ ఘనంగా ప్రారంభించారు. పెనుకొండ బాబయ్య స్వామీ దర్గా వంశపారం పర్య పీఠాధి పతి అయిన తాజ్ బాబా ఆధ్వర్యంలో 500అడుగుల జాతీయ పతాకంతో శాంతి ర్యాలీ ప్రారంభమయ్యింది. డిఎస్పీ హుస్సేన్ పీర ఈ ర్యాలీని ప్రారంభించారు. రవిశంకర్ గురూజీ, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, జిల్లా రచయితల సంఘం అధయక్షులు జాబిలి చాంద్ బాషా, ముస్లీం నగార్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూక్, బహుజనన వేధిక శివరామకృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్దన్న, రామాంజి,

మిగతా 2లో

## పరిటాల రవీంద్ర ఇత్తడి నాణెం విడుదల

మాజీ మంత్రి పరిటాల సునీత....

పరిటాల రవీంద్ర ఘాటుకు నివాళులర్పించిన గుంటూరు, విజయవాడ పరిటాల అభిమానులు....



**రామగిరి మేజర్ న్యూస్:** మాజీ మంత్రి కీర్తిశేషులు పరిటాల రవీంద్ర భౌతికంగా దూరమై నేటికీ 7,000 రోజులు పూర్తయిన సందర్భంగా రామగిరి మండలంలోని మాజీ మంత్రి పరిటాల సునీత స్వగ్రామం వెంకటాపురంలోని పరిటాల రవీంద్ర ఘాటు వద్ద విజయవాడ గుంటూరు జిల్లాలకు చెందిన పరిటాల రవీంద్ర అభిమానులు పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఆ మహనీయుని పేరు పై చేసిన సేవలను స్మరించుకుంటూ తన చిత్రపటంతో తయారుచేసిన బ్రాస్(ఇత్తడి) నాణాన్ని పరిటాల రవీంద్ర ఘాటు వద్ద పరిటాల సునీతమ్మ పరిటాల అభిమానుల సమక్షంలో మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ముందుగా వారు పరిటాల రవీంద్ర ఘాటుకు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పరిటాల సునీత సోదరుడు బాలాజీ, మండల కన్వీనర్ సుధాకర్, తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు, తదితర టిడిపి కార్యకర్తలు పరిటాల రవీంద్ర అభిమానులు పాల్గొన్నారు.



## పంట పొలాలను పరిశీలించిన కేంద్ర బృందం

**గుత్తి, మేజర్ న్యూస్ :** వర్ష బావంతో నష్టపోయిన రైతుల పోలాలను కేంద్ర కరువు బృందం మంగళవారం పరిశీలించారు. మండలంలోని వన్నేదోడ్డి గ్రామం పోలంలో రైతులు వెంకటేశ్వరమ్మ, పెద్దయ్య సాగుచేసిన కంది పత్తి పంటలను పరిశీలించారు.

మిగతా 3లో

## అంగన్వాడి వర్కర్ల సమస్యపై నిరవధిక సమ్మె

**యాడికి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్లు హెల్పర్ల యూనియన్ నిరవధిక సమ్మెను మంగళవారం అంగన్వాడి కార్యకర్తలు స్థానిక లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద నిర్వహించారు. అనంతరం వారు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలంటూ అహర్నిశలు కష్టపడుతున్నామంటూ అంతేకాక రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని రిటైర్డ్ అయిన తర్వాత వారి ఇంటిలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని వారు నినాదాలు చేశారు. ఇందుకు సిఐటియు వారు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, వర్కర్స్, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



## నేడు చౌడేశ్వరి జ్యోతుల మహోత్సవం

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక తొగట వీర క్షత్రియ సంఘం వారి ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారుజామున జ్యోతుల మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని సంఘం వారు తెలిపారు. మంగళవారం నుంచి చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం రాత్రి నుంచి అమ్మవారి ఊరేగింపుతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## ఈసారి ప్రభుత్వం మాదే.. అభివృద్ధే ధ్యేయం : టిడిపి



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిక్కేపల్లి గ్రామంలో మంగళవారం బాబు బాబు గ్యారెంటీ భవిషత్తు కార్యక్రమాన్ని టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు నిర్వహించారు. ఈసారి వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని జగన్ పాలన ఎండగట్టాలని జగన్ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని, నిత్యవసర వస్తువులు పెంచి గుదిబండ బిగిస్తున్నారని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఒడ్డెర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి దేరంగుల నాగ శేఖర్, బొట్టు శేఖర్, మధురాజు, తాంద్ర విక్రమ్, మధురాజు పెయింటర్ విజయ్, విజన్ స్కూల్ విశ్వం నారాయణస్వామితో పాటు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## 500అడుగుల జాతీయ పతాకంతో శాంతి ర్యాలి

మొదటి పేజీ తరువాయి

డివిఎంసి మెంబర్ మూర్తి, సమత సంస్థ ఆది నారాయణ, షా హుమైన్ రైట్స్ షమీవుల్లా, వెంకటేశులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. పెనుకొండ పురవీధుల గుండా ర్యాలీ జూనియర్ కళాశాల, అంబేద్కర్ సర్కిల్, దర్గా సర్కిల్, గుండా బాబయ్యదర్గా ప్రాంగణంలో జాతీయ గీతంతో ముంగించి, ఆనంతరం దర్గా ప్రాంగణంలో శ్రీ బాబయ్య స్వామి క్రీడా ఉత్సవాలు ప్రారంభించారు. ఇందులో తాజ్ బాబా మాట్లాడుతూ కుల, మత, వర్గ భేదాభా వాలకు అతీతంగా అందరూ కలవాలని మనమంతా ఒక్కట అని, మన జాతి, భారత జాతి మన మతం శాంతి మతం అన్నా రు. రండి అందరు కలిసి ప్రపంచశాంతి కోసం అడుగులు వేద్దాం అని పిలుపు నిచ్చారు.

## నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి అభినందనీయం

### - మున్సిపల్ వైస్ చైర్మన్ కాచర్ల లక్ష్మి

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి అభినందనీయమని మున్సిపల్ వైస్ చైర్మన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం బ్రాహ్మణ వీధి సచివాలయం వద్ద పల్లెకు పోదాం అనే కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. 13వ వార్డుకు రాష్ట్ర ప్రభుత్వం డిపిటి/నాన్ డిప్యూటీ ద్వారా సంక్షేమ పథకాలకు (22.66 కోట్ల రూపాయలు) అందజేసిన డిస్ప్లే బోర్డును వారు ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఏ ప్రభుత్వము చేయలేని అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేయడం పట్ల ప్రజలు మన్ననలు పొందడం జరిగిందన్నారు. అదేవిధంగా ధర్మవరం నియోజకవర్గానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అవసరానికి మించి నిధులు తేవడం నియోజకవర్గం నడపడం కేతిరెడ్డికి సాధ్యమైందని వారు తెలిపారు. కేతిరెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు నియోజకవర్గ ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు. గుడ్ మార్నింగ్ పేరిటన నియోజకవర్గంలో అన్ని మండలాలలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి అప్పటికప్పుడే పరిష్కరిస్తూ ప్రజల ఆశీస్సులు కూడా పొందుతున్నారని తెలిపారు. మరోసారి జగన్మోహన్ రెడ్డిని ఎమ్మెల్యే కేతిరెడ్డిని ఎన్నికల్లో అధిక మెజార్టీతో ప్రజలు గెలిపించుకుంటారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తీర్థాల స్వర్ణలత, మాసపల్లి సాయికుమార్, కోఆప్షన్ సభ్యులు షేక్ షమీం, నాయకులు సుభాన్ భాష, తీర్థాల రమణ, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డెక్కిన జగనన్న ఇళ్ల నిర్మాణం లబ్ధిదారులు



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జగనన్న ఇళ్ల నిర్మాణం పనులు నత్తనడక సాగుతున్నాయని డబ్బులు తీసుకొని మాకు మోసం చేశారంటూ లబ్ధిదారులు మంగళవారం రోడ్డెక్కి ధర్నా ఆందోళన నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ రోజు ఒకరు వచ్చి డబ్బులు ఇస్తాం కట్టిస్తాం అనే మాటలు చెబుతున్నారు. తప్ప పనులు సాగలేదని 35వేల రూపాయలు తీసుకొని నెలలు గడుస్తున్న నిర్మాణం పనులు పట్టించుకోలేదన్నారు. సోమవారం కాంట్రాక్టర్ వచ్చి మేము నిర్వహిస్తాము. డబ్బులు ఇస్తామంటూ మాటలు చెప్పి వెళ్తున్నారే తప్ప మా సమస్యలు పరిష్కరించే నాధుడే లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మండల అధికారులు తలలు పట్టుకున్నారు గతంలో కొంతమంది లబ్ధిదారులతో తొలత కాంట్రాక్టర్కు 35వేల రూపాయలు ఇప్పిచ్చామని ప్రస్తుతం ఆ కాంట్రాక్టర్ చేతులెత్తేసారని లబ్ధిదారులు తెలిపారు. మా సమస్య పరిష్కారం అయ్యేంతవరకు రోడ్డుపై ఆందోళన వినిపించేది లేదంటూ లబ్ధిదారులు భీష్మించుకుని కూర్చున్నారు. అనంతరం పోలీసులు వైసీపీ నాయకులు మీ డబ్బులు వచ్చేలా మేము చేస్తామని హామీ ఇవ్వడంతో లబ్ధిదారులు ఆందోళన విరమించారు.

### అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను

# పరిష్కరించాలి

### సమ్మె బాటలో అంగన్వాడీలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు, సహాయకుల న్యాయమైన డిమాండ్ల ను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, లేదంటే ప్రభుత్వంపై అంగన్వాడీల పోరాటం తప్పదని సిఐటియు ప్రతినిధులు ధనలక్ష్మి, శ్వేత నాగు, రంగమ్మ అన్నారు. మంగళవారం స్థానిక రిజిస్టార్ కార్యాలయం వద్ద ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ( సిఐటియు ) ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు, వారి సహాయకులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాదయాత్రలో భాగంగా ఇచ్చిన హామీలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలకు తగ్గకుండా ఇవ్వాలని కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రా డ్యూటీ అమలు చేయాలని, మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలన్నారు. మినీ వర్కర్లకు పదోన్నతి కల్పించాలని, ఐసిడిఎస్ కేటాయించే బడ్జెట్ నిధులు పెంచాలని కోరుతున్నట్లు తెలిపారు. ప్రీ స్కూల్ ను బలోపేతం చేయాలని, హెల్పర్ల ప్రమోషన్లు వయస్సు 50 ఏళ్లకు పెంచాలని, సర్వీసులో ఉండి మృతి చెందిన వారికి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. వైయస్సార్ సంపూర్ణ పోషణ మినీ చార్జీలు పెంచాలని, గ్యాస్ సరఫరా ప్రభుత్వమే చేయాలని, లబ్ధిదారులకు నాణ్యతతో కూడిన సరుకులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దుచేసి, 2017 టిఎ బిల్లులు, ఇతర పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి సిఐటియు నాయకులు మధుసూదన్, రంగారెడ్డి మద్దతు ప్రకటించారు. తెదేపా ఆధ్వర్యంలో అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని సందర్శించి, వారికి పూర్తి సంఘీభావం తెలిపినట్లు పార్టీ శ్రేణులు తెలిపారు.



## గ్రామీణ డాక్ సేవక్స్‌ల నిరవధిక సమ్మె

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ పిలుపు మేరకు మంగళవారం నుండి వేతన కమిటీ లో అమలు కాని అంశాలపై ఇప్పటికే మూడంచెల పోగ్రాములు పూర్తి చేశాము. తపాల శాఖ ఉన్నతాధికారులు చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారని ఇందుకు నిరవధిక సమ్మెను చేయడం జరిగిందని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరవధిక సమ్మె డిమాండ్లు సివిల్ సర్వెంట్ హోదా వెంటనే ఇవ్వాలనీ ఎనిమిది గంటల పని భారం కల్పించాలని, 12, 24, 36 అదనపు సర్వీస్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ ఐదు లక్షలకు పెంచాలని, 180రోజుల సెలవు దినాలను దాచుకొని నగదుగా మార్చుకునే సౌకర్యం కల్పించాలని కుటుంబ సభ్యులతో సహా వైద్య సౌకర్యం కల్పించాలని కమలేష్ చంద్ర కమిటీ సిఫార్స్ చేసిన బంచింగ్ అమలు చేయాలనీ జిడిఎస్ మరియు డిపార్ట్మెంట్ కాంట్రిబ్యూషన్ 10% ఇవ్వాలని అలాగే తాత్కాలిక పెన్షన్ ఇవ్వాలని ఇన్సెంటివ్ కమిషన్ పద్ధతి రద్దుచేసి ఐపిపిబి, ఆర్ పి ఎల్ ఐ, పి ఎల్ ఐ, ఎన్ఆర్ఈజీఎస్ మరియు అన్ని రకాల సేవింగ్స్ పని బా రంలోకి తీసుకోవాలని రెగ్యులర్ జిడిఎస్ లు సెలవు పెట్టినప్పుడు వర్క్ లోడ్ తో సంబంధం లేకుండా సబ్ స్టీ ట్యూట్ ను అనుమతించాలి 7వ వేతన కమిటీలు అమలు కానీ అన్ని అంశాలను వెంటనే అమలు చేయాలనే డిమాండ్లను నెరవేర్చాలని లేదంటే సమ్మెను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్లా నాయక్ జయరాములు, శివానంద గాయత్రి, శారదమ్మ, శ్వేత, కార్తీక్, ఆనంద్, రఫీ, ముస్కాన్ వల్లి, వన్నూరు స్వామి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కును కల్పించడంలో అందరికీ న్యాయం చేస్తాం

### - ఆర్డీవో రమేష్ రెడ్డి

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో అర్హత గల వారందరికీ ఓటు హక్కును కల్పించడంలో తగిన న్యాయం చేస్తామని ఆర్డీవో రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో ఎన్నికల ప్రక్రియ విషయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా వివిధ రాజకీయ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇచ్చిన ఫిర్యాదులకు ఎంతవరకు పూర్తి చేశారని అడగడం జరిగింది. అదేవిధంగా ఫారం 6, 7, 8లపై పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అనంతరం ఆర్డిఓ మాట్లాడుతూ వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఇచ్చిన ఫిర్యాదులపై ఇప్పటికే విచారణ పూర్తి చేసి తగిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నేటి వరకు నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల ద్వారా ఆన్లైన్ ద్వారా ఫారం-6 కు రామా రవి 6000 దరఖాస్తులు, ఫారం-7 కు 8000, ఫారం-8 కు 5000 దరఖాస్తులు రావడం జరిగిందని, వీటన్నింటిపై 70 శాతం పూర్తి అయిందని వారు తెలిపారు. మిగిలిన వాటిని అనుకున్న షెడ్యూల్ తేదీల్లో పూర్తి చేశామని వారు తెలిపారు. ఈనెల 9వ తేదీ వరకు క్లెయిమ్స్ స్వీకరణ పూర్తి అయిందని, వచ్చిన వాటిపై ఈ నెల 26 వరకు పూర్తి విచారణ చేపడతామని తెలిపారు. తదుపరి జనవరి 5వ తేదీన ఎన్నికల జాబితా ప్రకటనను తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, ఉప తాసిల్దార్ అంపయ్యా, సిపిఐ, వైయస్సార్, టిడిపి, జనసేన, బిజెపి, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## బెలుగుప్పలో అంగన్వాడీ టీచర్ల సమ్మె



బెలుగుప్ప, న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి టీచర్ల నిరవదిక సమ్మెలోభాగంగా మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా మండల అంగన్వాడీ టీచర్లు సమ్మె నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ కనీస వేతనాలు 26 వేల రూపాయలు పెంచాలని, తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటిలో అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని మినీ వర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని ఐసిడియస్ కు బడ్జెట్ పెంచాలని, ప్రీస్కూల్ బలోపేతం చేయాలనీ, హెల్పర్ల ప్రమోషన్లు నిబంధనలు రూపొందించాలనీ, ప్రమోషన్ వయస్సు 50 సంవత్సరాలకు పెంచాలని, సర్వీసులో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, భీమా ఇవ్వాలని, వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని, గ్యాస్‌ను ప్రభుత్వ సరఫరా చేయాలని, లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలని, ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలని, 2017 బిల్లులు ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్లు చేస్తున్నామని మాడిమాండ్లు నెరవేర్చకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి సత్యవతి, సెక్టర్ లీడర్లు వరలక్ష్మి, రాధా, తిలోత్తమ, మారుతమ్మ, అలివేలమ్మ, ఈశ్వరమ్మ మరియు 62 సెంటర్ల టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై ఆశాలకు అవగాహన



ఉరవకొండ, మేజర్ న్యూస్ : తల్లిపాలు శిశువుకు శ్రేయస్కరమని, దీంతో బిడ్డ సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉంటారని వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆశాలకు అవగాహన కల్పించారు. మంగళవారం మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆశ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల విశిష్టత, ఆరు నెలల నుంచి రెండేళ్ల వరకు ఇచ్చే అదనపు ఆహారం ప్రాముఖ్యతను గురించి దిశా నిర్దేశం చేశారు. గర్భవతులకు ప్రసవం అనంతరం అందించే ఆరోగ్య సేవల వివరాలను తెలిపారు. ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకంలో భాగంగా దరఖాస్తు నింపే అంశం పట్ల పూర్తిస్థాయి శిక్షణ అందించారు. డాక్టర్ వెంకటేష్ నాయక్ చేతుల మీదుగా ఆశాలకు ఒక్కొక్కరికి రెండు చొప్పున చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ ఎం డి షఫీ, హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఏఎన్ఎం లు కోమల, చాముండేశ్వరి, పద్మావతి, అనూష, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### పంట పొలాలను పరిశీలించిన

# కేంద్ర బృందం



మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ప్రజాప్రతినిదులు సుభాష్ రెడ్డి తిమ్మరెడ్డి యంపిపి విశాలాక్షి మాట్లాడుతూ వర్షాలు సకాలంలో రాకపోవడంతో రైతులు సాగుచేసిన పంటలు చేతికి రాక రైతులు పూర్తి స్థాయిలో నష్టపోయినారని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం సాగునీరు తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు కు గురవుతున్నారని వారు తెలిపారు. నష్టపోయిన రైతులను కేంద్ర పంట నష్టపరిహారం ఇన్పుట్ సబ్సిడీ మంజూరు చేసి రైతులను ఆదుకోవలని వారు తెలిపారు. అదేవిధంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారం అందచేయాలని టిడిపి నాయకులు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, మాజీ యంపిపి వీరభద్రయ్య, మండల కన్వీనర్ బద్ధివలి పలువురు కేంద్రం కరువు బృందానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ జిల్లా అధికారులు డిప్యూటీ డైరెక్టర్ మద్దిలేటి పద్మలత పుష్పలత, గుత్తి ఏడిఏ వెంకటరాముడు, తహశీల్దార్ మహబుబ్ భాష, ఎఓ నాయకులు బేడల వెంకపరాముడు, హుసేన్ పీరా, గుత్తి సిఐ వెంకటరామిరెడ్డితో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి ఆర్థిక సహాయం



అనంతపురం, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో నాలుగో వార్డుకు చెందిన రాజు కూతురు వివాహానికి మంగళవారం ఆర్థిక సహాయం ప్రజానాయకుడు కత్తిరిమల చెన్నకేశవరెడ్డి, ఆర్థిక సహాయం అందించారు ప్రజా నాయకుడు చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం, అందించారు. ఈ కార్యక్రమంలో నాలుగవ ఇంచార్జ్ ఈశ్వర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి నగేష్ యాదవ్ శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను

# వెంటనే అమలు చేయాలి



రాయదుర్గం టౌన్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా ఐసిడిఎస్ సంస్థలో పనిచేస్తున్న అంగన్వాడి వర్కర్లకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను, సమస్యలను పరిష్కరించే వరకు ఈ పోరాటం ఆగదని సిఐటి జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున హెచ్చరించారు. మంగళవారం రాష్ట్రంగా అంగన్వాడి వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపడుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా రాయదుర్గం పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక వినాయక కూడలి నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన శిబిరంలో బైఠాయించారు. అనంతరం బి మల్లికార్జున మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ అంగన్వాడి వర్కర్ల సంక్షేమ పట్ల వారి సమస్యల పట్ల పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తోందని అన్నారు. తాము అధికారంలోకొస్తే తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్నటువంటి వేతనాల కంటే అదనంగా వేతనాలను ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ఇచ్చిన హామీని అమలు చేయకుండా తుంగలో తొక్కడం ఎంత మేరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అందుతున్నాయని ఇలాంటి తరుణంలో కేవలం 11000 రూపాయలతో అంగన్వాడీలు తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకుంటారో ముఖ్యమంత్రి గారే సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడీలకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని, తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటిని అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చి మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అంగన్వాడి వర్కర్లకు వర్తింపజేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేసి ఈ ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు రాధమ్మ, ఉల్లిగమ్మ శోభ రుద్రమ్మ, అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### టీచర్ మల్లేష్ ఆత్మహత్యాయత్నంపై...

# రాజకీయం చేయడం అర్థరహితం

**మల్లేష్ ఆర్థిక సమస్యలతో ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులే చెబుతున్నారు**

**వీటిని పచ్చ మీడియా గమనించాలని సూచన**

**వైసిపి విద్యార్థి విభాగం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎం జిలాన్**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలానికి చెందిన ఉపాధ్యాయులు మల్లేష్ ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య యత్నానికి పాల్పడితే, ఇలాంటి నెపాన్ని పచ్చ మీడియా ప్రభుత్వంపై నెట్టి బురదజల్లే ప్రయత్నాలు చేయడం అర్థరహితమని వైసిపి విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. జిలాన్ విమర్శించారు. మంగళవారం ఎం జిలాన్ విలేకరులతో మాట్లాడారు. మండలానికి చెందిన ఉపాధ్యాయులు మల్లేష్ విడపనకల్ మండలం పాల్తూరు ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన కొన్ని వ్యసనాలకు అలవాటు పడి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొని రూ 25 లక్షలకు పైబడి అప్పుల్లో చితికిపోయినట్లు గుర్తు చేశారు. ఉపాధ్యాయుని భార్య శివలక్ష్మి, బావ ఆదినారాయణ ఆత్మహత్యకు దారి తీసిన నిజాలను మీడియా ముందు వెల్లడించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్, రాష్ట్ర ప్రభుత్వంపై తమకు ఎటువంటి అసంతృప్తి లేదని, వైకాపా ప్రభుత్వం అధికారంలోనే తన భర్తకు ఉద్యోగ అవకాశం వచ్చినట్లు భార్య శివలక్ష్మి తెలిపినట్లు అన్నారు. ఉపాధ్యాయుడు మల్లేష్ ఆత్మహత్య ప్రయత్నానికి ప్రధాన కారణం ఆర్థిక పరిస్థితులే అన్న విషయాన్ని పచ్చ మీడియా గమనించాలని తెలిపారు. ఆత్మహత్యకు సిపిఎస్ రద్దు చేయకపోవడమేనని, ప్రభుత్వంపై ఆయనకు అసంతృప్తి ఉన్నట్లు ప్రచారం చేయడం సరైన విధానం కాదని సూచించారు. ఉపాధ్యాయులు మల్లేష్ త్వరగా కోలుకోవాలని వైసిపి విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం జిలాన్ ఆకాంక్షించారు.

## కళ్యాణదుర్గంలో అంగన్వాడీల సమస్యల పరిష్కారానికై ధర్నా

**తమ డిమాండ్లు పరిష్కరించకుంటే నిరవధిక సమ్మెకు సిద్ధం అంటున్న అంగన్వాడీలు**



కళ్యాణదుర్గంటౌన్, మేజర్ న్యూస్ : అంగన్వాడీల సమస్యల పరిష్కారానికై వారి డిమాండ్లపై ప్రభుత్వం పరిష్కార మార్గం చూపకపోవడంతో తమ డిమాండ్ల సాధనకై అంగన్వాడీల యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం కళ్యాణదుర్గం తాలూకా ఆఫీస్ పరిధిలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి నాయకురాలు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, అంగన్వాడీలకు తెలంగాణ కంటే వేతనాలు అదనంగా చెల్లిస్తామన్న ముఖ్యమంత్రి జగన్ మాట నిలబెట్టుకోలేదన్నారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తూ ప్రభుత్వం అమలు చేసే ప్రతి కార్యక్రమంలో అంగన్వాడీలకు భాగస్వామ్యం కల్పించే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, పలు డిమాండ్లను జగన్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని తమ డిమాండ్లతో కూడిన పలు సమస్యలను పట్టించుకోకుండా ఉంటే డిమాండ్ల సాధనకై అంగన్వాడీలు ఎంతటి ఎవరికైనా ఉద్యమం కొనసాగిస్తామని ఈ సందర్భంగా అంగన్వాడీ నాయకురాలు సిఐటియు నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో జగన్ ప్రభుత్వం ఇచ్చిన అంగన్వాడీల సమస్యల నెరవేర్చే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని లేనిపక్షంలో జగన్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే విధంగా సిఐటియు పలు విభాగాల సంఘాల ఆధ్వర్యంలో అంగన్వాడీలు ఉద్యమాలకు తెర లేపాల్సి వస్తుందని ఇప్పటికైనా జగన్ ప్రభుత్వం చిన్న జీతాలపై ఆధారపడిన అంగన్వాడీలకు ప్రభుత్వ పరంగా తమకు అవకాశం కల్పించాలని లేనిపక్షంలో తమ డిమాండ్ల సాధనకై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ బాట తప్పదని ఈ సందర్భంగా పలువురు యూనియన్ నాయకులు సిఐటి నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటి నాయకులు అంగన్వాడీ నాయకురాలు పాతక్క, లక్ష్మి, వరలక్ష్మి, తులసి, భారతి, పద్మావతి, అనిత, జయశ్రీ, నాగమణి, ప్రమీలమ్మ, విమలమ్మ, విజయలక్ష్మి, రేణుక, వనజాక్షి తదితర అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

### తమ్ముడి జ్ఞాపకార్థం

# అన్న వితరణ

అనంతపురం, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం పామిడి ప్రభుత్వ ఆసుపత్రి నందు తమ్ముడు జ్ఞాపకార్థం రోగులకు ఉపయోగపడే వీల్ చైర్ ని డ్రైవర్ వరప్రసాద్ డాక్టర్, ఎల్లప్ప, మౌనిక వీల్ చైర్ ని అందజేశారు. అనంతరం డాక్టర్లు మాట్లాడుతూ మీలాంటివారు ఎంతో సేవా గుణం ఎంతోమందికి ఉంటే మనమందరం సుఖంగా జీవించవచ్చు. ఎందుకంటే ఈ మధ్యకాలంలో ప్రాణంతో ఉన్నప్పుడే అన్నదమ్ములు గొడవలు చేసుకుంటూ ఇస్తానుసారంగా వ్యవహరిస్తుంటారు మీరు మాత్రం ఎలాగైనా, తమ్ముడు కోసం ఈ చైర్మన్ అందించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులతో వైసిపి నాయకులు సమావేశం



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని చందన పిన్నేపల్లి లేవుట్ల లో జగనన్న గృహ నిర్మాణం లబ్ధిదారులతో మంగళ వారం సాయంత్రం ఐదు గంటల సమయంలో మండల కన్వీనర్ బొమ్మ రమేష్ నాయుడు వైసిపి నాయకులు బ్రహ్మానందరెడ్డి ఎంపీడీవో నరసింహ సమావేశం నిర్వహించారు. ఇందులో బొంబాయి రమేష్ నాయుడు మాట్లాడుతూ లబ్ధిదారులు ఆందోళన లేదని ప్రస్తుతం మీకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా లబ్ధిదారులకు న్యాయం చేస్తానని ప్రస్తుతం ఉదయం నుంచి ఎమ్మెల్యే ప్రోగ్రాం కార్యక్రమంలో ఉన్నందువలన మీ వద్దకు రాలేకపోయానని లబ్ధిదారులకు వైసిపి నాయకులు తెలిపారు. నిన్నటి రోజు మీకు కాంట్రాక్టర్ తెలిపారు కదా అని ఇలా ఆందోళన చేయడం ధర్మం కాదన్నారు. మీకు ఎలాంటి నష్టం జరగకుండా లబ్ధిదారులకు న్యాయం చేస్తామని మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, కాంట్రాక్టర్ బ్రహ్మానంద రెడ్డి హామీ ఇచ్చారు. మీ మాటపై నమ్మకం ఉందని లబ్ధిదారులు బొంబాయి రమేష్ కు తెలిపారు.



## పార్టీలు, కులాలు చూడొద్దండి..

### అర్హులైన వారందరికీ తప్పనిసరిగా న్యాయం జరగాలి : ఎమ్మెల్యే పెద్దారెడ్డి

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఓబులాపురం కోనప్పలపాడు యాడికి గ్రామాల్లో మంగళవారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విస్తృతంగా పర్యటించారు. తొలుత గ్రామ సచివాలయం తనిఖీ నిర్వహించి వివిధ వికాస్ ను పరిశీలించి అనంతరం రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలను ప్రవేశపెట్టిన వాటిని ఏ విధంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని ఆరా తీశారు అంతేకాక పార్టీలకు కులాలకు మతాలకు అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకాల అందేలా చేపట్టాలన్నారు. అనంతరం ఓబులాపురం కొనప్పలపాడు గ్రామాల్లో 10కుటుంబాలు చెందిన టిడిపి నాయకులు వైయస్సార్ సిపి తీర్థం పుచ్చుకున్నారు. జగన్మోహన్ రెడ్డి చేపట్టిన మంచి పనులు వల్లనే ఆకర్షితులై పార్టీలకు చేరుతున్నట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి వారికి వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఏ ఒక్కరికి జగన్ ప్రభుత్వంలో అన్యాయం జరగదని ప్రతి ఇంటిలోనూ ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని కేతిరెడ్డి పెద్దారెడ్డి తెలిపారు. ఈ రెండు గ్రామాల్లో పర్యటించి సమస్యలు ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కార దిశగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, వెంకట్రామిరెడ్డి, ఉప సర్పంచ్ చంద్రమోహన్, అవుకు నాగరాజు, రామ్మోహనం, కోట చౌదరి, బాల పెద్దయ్య, గుడిపాడు సర్పంచ్ వెంకటరామిరెడ్డి, దేవేందర్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, పద్మనాభ రెడ్డితో పాటు వివిధ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవరపల్లి గ్రామంలో 'భవిష్యత్తుకు గ్యారంటీ'



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారంటీ పథకాల గురించి నియోజకవర్గ ప్రజలకు వివరించే కార్యక్రమంలో భాగంగా మంగళవారం టీడీపీ అనంతపూర్ పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు పామిడి మండలంలోని దేవరపల్లి గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడును మళ్ళీ ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం గురించి, ప్రజలలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ దేవరపల్లి సర్పంచ్, కే నటికల్లు, రామంజి, సుధాకర్, నాగార్జున, తిరుపాలు, వేగోపాల్ రావు, లక్ష్మీనారాయణ, రామాంజనేయులు, రాఘవేంద్ర, మస్తానయ్య, ఓబ్లేసు ఎంపీటీసీ, నాగేశ్వరావు, వీరాంజనేయులు, రాధా, చాగంటి గోవిందరాజులు, నారాయణ, మనోహర్ పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి



మొదటి పేజీ తరువాయి

ఆ సమయంలో అనంతపురంలో జరిగిన అభివృద్ధి శూన్యమని చెప్పారు. ఎన్నికలు వస్తున్నాయని తెలిసి అందరూ బయటకు వచ్చి కల్లిబొల్లి మాటలు చెబుతున్నారని విమర్శించారు. ప్రజలు ఐదేళ్లు అధికారం ఇస్తే అప్పటి నాయకులు ఎందుకు అభివృద్ధి చేయలేకపోయారని ప్రశ్నించారు. డ్వాక్రా సంఘాల రుణాలు రద్దు చేస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు.. తీరా అధికారంలోకి వచ్చాక మహిళలను నిండా ముంచారని గుర్తు చేశారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానని యువతను మోసం చేసిన ఘనత కూడా చంద్రబాబుదేనని అన్నారు. జగన్ సీఎం అయ్యాక సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ఒకే నోటిఫికేషన్‌తో 1.40 లక్షల పోస్టులు భర్తీ చేశారని తెలిపారు. కోవిడ్ వచ్చినా, వరదలు వచ్చినా వాలంటీర్లు ప్రజలకు అండగా నిలిచారని, వారి సేవలు అమోఘమని కొనియాడారు. పేదలకు మంచి జరుగుతుంటే ఎల్లో మీడియా, ఎల్లో నాయకులు నిత్యం అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు జనవరి నుంచి పింఛన్ మొత్తాన్ని రూ.3000కు పెంచనున్నట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని అన్నారు. పేదల సొంతింటి కల సాకారం చేయడానికి అనంతపురంలో 23 వేల మందికి పట్టాలు అందజేశామని, చాలా వరకు నిర్మాణ దశలో ఉన్నట్లు తెలిపారు. 2014 నుంచి 2019 వరకు అధికారం చలాయించిన నాయకులు ఇప్పుడు మీ ముందుకు వస్తున్నారని, అలాంటి నాయకులను వాళ్లు అధికారంలో ఉండి ఏం చేశారో ప్రశ్నించాలని ప్రజలకు సూచించారు. టీడీపీ పాలనకు, వైసీపీ పాలనకు మధ్య తేడాను గమనించి మంచి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. నాలుగున్నరేళ్లలో అనంతపురంలో ఏకంగా రూ.800 కోట్లతో అభివృద్ధి పనులు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జేసిఎస్ కన్వీనర్ రామకృష్ణా రెడ్డి, వైసీపీ క్లస్టర్ కన్వీనర్ మధుసుదన్ గౌడ్, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్ రెడ్డి, కార్పొరేటర్లు ఇసాక్, శ్రీనివాసులు, రాజేశ్వరి, సచివాలయ కన్వీనర్లు ధను బాబు, కిషోర్ బాబు, అనిల్, నస్రీన్, పద్మావతి, నాయకులు నడివంక నాగరాజు, పుల్లయ్య, రామచంద్ర, షరీఫ్, దాదు, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన నిలబడితే దౌర్జన్యమా?

మొదటి పేజీ తరువాయి

వ్యక్తులు ఆ స్థలం మాదే అని చెబుతూ అందరూ కలిసి ఆ ఇంటిని గతంలో కూల్చి వేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో పోలీసులను రెవెన్యూ అధికారులను సంప్రదించగా అది మాదేనని చెప్పడంతో మళ్ళీ తిరిగి ఇళ్ల నిర్మాణం చేపడుతూ బేస్ మట్టం వరకు నిర్మించినట్లు తెలిపారు. దానిని కూడా రాత్రికి రాత్రే లక్ష్మీదేవి మరియు కొందరు వ్యక్తులు వచ్చి దాన్ని కూల్చివేసినట్లు ఆమె మండిపడ్డారు బేస్ మట్టం తొలగించడంతో వార్డు ఇన్చార్జ్ అయినటువంటి వైస్ చైర్పర్సన్ భర్త జమీల్ ను మరియు టిప్పు సుల్తాన్ ఇత్తదుల్ ముస్లిం కమిటీని న్యాయం కోసం సంప్రదించినట్లు చెప్పారు. నాకు అండగా నిలబడి వారు పోరాటం చేస్తున్నందుకు వారిపై నిందలు మోపడం పద్ధతి కాదని పేర్కొన్నారు అనంతరం జమీల్ మాట్లాడుతూ బాధితురాలికి గతంలోనే ఇల్లు మంజూరు అయిందని అప్పట్లోనే 40 వేల రూపాయలు మరియు 43 బస్తాలు సిమెంట్ మంజూరు కావడంతో ఇంటిని నిర్మించినట్లు తెలిపారు. రసూల్ బి తో అన్ని పత్రాలు ఉన్నందున ఆమెకు అండగా నిలబడ్డామని దానిని ఆసరాగా చేసుకుని కొందరు వ్యక్తులు నాపై బురద చల్లటం ఎంతవరకు న్యాయమని దానిని మానుకోవాలని మండిపడ్డారు ఆమెకు న్యాయం చేయడం కోసమే ఆమె పక్షాన నిలబడ్డామని తెలిపారు. ఒక పత్రికలో దౌర్జన్యం చేశానని రాయడం ఎంతవరకు న్యాయమని ఏదైనా రాసేటప్పుడు నిజా నిజాలను తెలుసుకొని రాయాలని కోరారు. ఆమెకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని అవసరమైతే పోరాటాలు కూడా చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ కోఆప్షన్ మెంబర్ ప్లేయింగ్ మాబు, ఈద్గా కమ్యూనిటీ హాల్ చైర్మన్ ఎస్కె మౌలా, టిప్పు సుల్తాన్ విత్ హదల్ ముస్లిం కమిటీ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు ఎండి ఆర్ ఖలీల్, నాయకులు జబీర్, తన్వీర్, గఫర్ ఖాన్, దౌల, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ భర్త జమీల్

## కళ్యాణదుర్గంలోని నార్త్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మాయకు అభినందనలు

### నార్త్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కిరణ్ చౌదరి



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ ఆర్డిటి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మొట్టమొదటి హాకీ ఫైనల్ లో టోర్నమెంట్లో కళ్యాణదుర్గం పట్టణ జట్టు అండర్ ఎయిట్ విభాగంలో మొదటి స్థానంలో పట్టణంలోని కళ్యాణదుర్గం నార్త్ ఉన్నత పాఠశాల ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని మాయ ఉండటాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి బాయి ఫిజికల్ డైరెక్టర్ కిరణ్ చౌదరి పలు ఉపాధ్యాయులు అభినందించారు. అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆర్డిటి నిర్వహించిన మొదటి ఆకీ ఫెస్టివల్ టోర్నమెంట్ లో పట్టణ జట్టు అండర్ ఎయిట్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచిన నార్త్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మాయని పాఠశాల ఉపాధ్యాయ బృందం మంగళవారం పాఠశాల ఆవరణలో అభినందించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కిరణ్ చౌదరి విద్యార్థులు మాయను ప్రత్యేకించి అభినందించారు. క్రీడారంగంలో మరింత మెరుగు అయ్యేవిధంగా ప్రతి విద్యార్థి పాల్గొని విజయం చేకూర్చుకోవాలని ఈ సందర్భంగా కిరణ్ చౌదరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, ఫిజికల్ డైరెక్టర్ కిరణ్ చౌదరి, పలువురు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలపై శంఖారావం.. అంగన్ వాడి వర్కర్ల ఆందోళన



**అనంతపురం, మేజర్ న్యూస్ :** అంగన్వాడీ వర్కర్ల సమస్యల పరిష్కరించాలంటూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. అనంతపురం జిల్లా పామిడి మండలం అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు మంగళవారం ఆందోళన బాట పట్టారు. పామిడి తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా సమ్మెను నిర్వహించారు. ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించాలని సిఐటియు యూనియన్ నాయకురాలు జయంతి పేర్కొన్నారు. తెలంగాణ కంటే అధికంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్మానాల అమలు చేయాలని కోరారు. రిటైర్మెంట్ బెన్ఫిట్ 3లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎప్పటినుంచో పరిష్కారంకానీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి వర్కర్లు సమ్మెలో పాల్గొన్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ కంటే వెయ్యి రూపాయల అధికంగా ఇస్తామని ప్రకటించి నేటికీ అమలు చేయటం లేదని విమర్శలు చేసారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం చర్చల పేరుతో 11వ తేదీన యూనియన్స్ సభ్యులను పిలిచి చివరికి మొండి చెయ్యి చూపించారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలని లేకుంటే ఉద్యమం మరింత ఉధృతం చేసి కలెక్టరేట్లను ముట్టడిస్తామని హెచ్చరిం చారు. అంగన్వాడీ వర్కర్లు,ఆయాలు దీక్షా శిబిరంలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలపై సజ్జలకు వినతి



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డికి వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ తోపాటు పి ఆర్ టి యు రాష్ట్ర, జిల్లా నాయకులు విన్నవించారు. మంగళవారం విజయవాడలో నాయకులు అశోక్ కుమార్ రెడ్డి, పివి రమణారెడ్డి, రజినీకాంత్ రెడ్డి, సుందర్ లతో పాటు ఎమ్మెల్సీలు ఎం వి రామచంద్ర రెడ్డి, కల్పలత రెడ్డి, అప్పి రెడ్డి లతో కలిసి ఉపాధ్యాయ సమస్యలను సజ్జల దృష్టికి తీసుకెళ్లారు. పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని, పిఎఫ్ లోన్లు, మెడికల్ బిల్లులు వెంటనే చెల్లించాలని, 12వ టి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని, ఉపాధ్యాయులకు పనిభారం తగ్గించి బోధనకే పరిమితి చేయాలని, సకాలంలో వేతనాలు ప్రతినెల 1వ తేదీన చెల్లించాలని డిమాండ్ చేశారు. వారి సమస్యలను ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి విన్నవించారు. సావధానంగా సమస్యలను విన్న సజ్జల ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

# శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలి

## – కేంద్ర కరువు బృందానికి జిల్లా రైతు సంఘం నేతల వినతి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంత జిల్లాలో శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టి జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ అనుబంధం ఏపీ రైతు సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున మంగళవారం కలెక్టరేట్లో కేంద్ర కరువు బృందం అధికారి పంకజ్ యాదవ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర కరువు బృందాలు కూడా కరువులు వచ్చినప్పుడు జిల్లాలో పర్యటిస్తున్నారు అని పేర్కొన్నారు. నష్టాలను తెలుసుకొంటున్నారు, పంటలను పరిశీలన చేస్తున్నారు. దీనిపైన కేంద్ర కరువు బృందాల వారు సీరియర్సగా పరిగణించి జిల్లాను కరువు నుండి విముక్తి కల్గించేందుకు శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టడానికి చర్యలు తీసుకొని జిల్లా రైతాంగాన్ని కాపాడాలని వ్యవసాయం లాభసాటిగా తీర్చిదిద్దాలని, రైతుల ఆత్మహత్యలు నివారించాలని, జిల్లాను కాపాడాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు బి. గోవిందు,డి.చిన్నప్ప యాదవ్, టి. నారాయణస్వామి, మధు యాదవ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# మర్తాడులో పంట కోత ప్రయోగాలు..



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎస్ బ్రాహ్మణ పల్లెలో మంగళవారం పెసల పంట కోత ప్రయోగాలు నిర్వహించినట్లు వ్యవసాయ శాఖ అధి కారి లక్ష్మీనర సింహ తెలిపారు. గత ఖరీఫ్ సీజన్లో ఎస్ బ్రాహ్మణ పల్లికి చెందిన పప్పు రమ్మ, నారాయణమ్మ అనే మహిళా రైతులకు చెందిన పొలంలో సాగుచేసిన పెసల పంట దిగుబడి నిర్ధారణ నిమిత్తం పంట కోత ప్రయోగం నిర్వహించడం జరిగిందన్నారు. పంట దిగుబడిని నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదిక అందించడం జరుగుతుందన్నారు. అలాగే ప్రస్తుత రభీ సీజన్లో పంట సాగు చేసిన రైతులు తమ పంటల ను తప్పనిసరిగా పంట నమోదు చేయించా లని ఆయన కోరారు.

# పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే

తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి పట్టణం లోని 34వార్డ్ నందు మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పర్యటించిచారు. ఈ సందర్భంగా ఆయన వార్డులో పర్యటిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ రూప, రాఘవేంద్ర, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రతి వ్యక్తిని కలిసి జగనన్న చేసిన మంచి తెలుపుదాం : ఎమ్మెల్యే



**కదిరిటౌన్, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలోని కంచుకోట సచివాలయం పరిధిలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం లో ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దా రెడ్డి మంగళవారం పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడు తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయ డానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. జగనన్న అధి కారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ కార్య క్రమాల ద్వారా ప్రజలకు ఏమి మేలు జరిగిం దో ప్రతి వ్యక్తిని కలిసి వివరించడానికి మంచి అవకాశమన్నారు. ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని ప్రజల మద్దతు పొందా లన్నారు. జగనన్న చేపట్టిన కార్యక్రమాల వివరాలను ఇంటింటికి వెళ్లి చెప్పడం, వాటితో వారికి ఏమి లబ్ధి చేకూరినదో వివరిం చడం చేయాలన్నారు. ఇవన్నీ వివరించడం వల్ల జగనన్న ప్రభుత్వం నిజంగా ఏమి పని చేసిందో ప్రజలకు అర్థమవుతుందన్నారు. 2024 ఎన్నికలలో జగన్నను ముఖ్య మంత్రి చేసుకోవడానికి ప్రతి ఒక్క కార్యకర్త ఇప్పటినుండి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## కందుకూరు, తలుపూరులో

# ఇంటర్ మినిస్టీయల్ సెంట్రల్ టీం పర్యటన



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ పరిధిలోని కందుకూరు గ్రామంలో, ఆత్మకూరు మండలం తలపూరు గ్రామంలో ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం సభ్యులు పర్యటించి కరువు పరిస్థితిపై పరిశీలన చేశారు. సోమవారం ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం లీడర్ పంకజ్ యాదవ్, ఐ.ఏ.ఎస్. (జాయింట్ సెక్రెటరీ, డి.ఏ.ఎఫ్.డబ్ల్యూ), జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం సభ్యులు .పొన్నుస్వామి, మహేష్ కుమార్, కైలాష్ శంక్ల, తదితరులు క్షేత్రస్థాయిలో పర్యటిం చారు. ముందుగా అనంతపురం రూరల్ పరిధిలోని కందుకూరు గ్రామంలో రైతు ఏ.నారాయణప్పకు చెందిన కంది పంటను పరిశీలించి రైతులతో సమావేశం నిర్వహించారు. అక్కడ రైతులు అల్లు నారాయణప్ప, చిన్న వెంకటప్ప తదితరులతో ఏ ఏ పంటలు సాగు చేశారు, ఎంత నష్టం వాటిల్లింది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో సమావేశం నిర్వహించగా, కందుకూరుకు చెందిన ఏ.రామ లింగయ్య, చియ్యేడు గ్రామానికి చెందిన పి.రవీంద్ర రెడ్డి, రామకృష్ణ, బండిల గ్రామానికి చెందిన త్రిలోక్ నాయుడు, నరసమ్మ అనే రైతులు పంట సాగు, పంట ఖర్చు, నష్టం వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి శాఖ పరిధిలోని నివేదికలను తెలిపారు. తదనంతరం ఆత్మకూరు మండలం తలపూరు గ్రామంలో కంది పంట నష్టం వివరాలను ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం సభ్యులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్ రెడ్డి, ఆర్డీఓ గ్రంధి వెంకటేష్, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, రేకులకుంట ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త సహదేవ రెడ్డి, హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్, పశుసంవర్ధక శాఖ జెడి సుబ్రహ్మణ్యం, హార్టికల్చర్ డిడి రఘునాథ రెడ్డి, ఏపీఎంఐపి పిడి ఫిరోజ్ ఖాన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఇహషాన్ బాషా, పబ్లిక్ హెల్త్ ఈఈ సతీష్ రెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, డీఆర్డీఏ పిడి నరసింహారెడ్డి, అగ్రికల్చర్ డిడి మద్దిలేటి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, తహసీల్దార్ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా, డివిజన్, మండల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఉన్న లక్ష మంది అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్ల వేతనాలు, గ్రాట్యూటీ తదితర సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిశు సంక్షేమ పథకాన్ని బలోపేతం చేయాలని కోరుతూ ఈ నెల 12వ తేదీ నుండి రాష్ట్రవ్యాపితంగా అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె చేస్తున్నారు. మంగళవారం బుక్కరాయసముద్రం తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ సమ్మెను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప సిఐటియు మండల కార్యదర్శి సి నాగేంద్ర ,రైతు సంఘం మండల నాయకులు సంజీవరెడ్డి , అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ నాయకురాలు కాత్యాయని తులసి, రత్న,విమల, సుభాషిణి, గీత, తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వానికి వినతులు ఇస్తున్నప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదు. అనివార్య పరిస్థితిలో సమ్మెలోకి రాష్ట్రంలో ఉన్న 55,605 అంగన్‌వాడీ సెంటర్లను డిసెంబర్ 12 నుండి నిరవధికంగా మూసి వేయాలని ప్రధాన మూడు యూనియన్లూ నిర్ణయించ్చారన్నారు.కనీస వేతనాలు రూ .26 వేలు ఇవ్వాలనీ, 'సుప్రీం' తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.



# బాలికల భద్రత సామాజిక బాధ్యత..

అగలి మేజర్ న్యూస్ : బాలికల భద్రత సామాజిక భాద్యతగా తీసుకోవాలని ప్రధానంగా బాల్యవివాహలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిడిపిఓ నాగమల్లేశ్వరి ఆర్డిటి సెక్టార్ టీం లీడర్ ఆదినారాయణ డెప్యూటీ తహసీల్దార్ సుబ్బారావు సూచించారు. మండల పరిధిలోని మధూడి ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆర్.డి.టి, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలు నిర్వహించారు. తొలుత చిన్నారులకు లఘుచిత్రాల ద్వారా ప్రస్తుత సమాజంలో ఎదురైయ్యే సమస్యల్ని ఎలా ఎదుర్కోవాలి ( బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు ) అనే విషయాలను క్షుణ్ణంగా వివరించారు. వారు మాట్లాడుతూ బాలల హక్కులను పరిరక్షించడం మనందరి లక్ష్యం కావాలని ఆర్ డి టి సంస్థ కర్ణాటక సరిహద్దు మండలాల్లో ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణ కోసం ఎంతో కృషి చేస్తుందని అందులో ముఖ్యంగా బాల్య వివాహాల నిర్మూలనకు ముందస్తు చర్యగా గ్రామ స్థాయిలోను పాఠశాల, కళాశాలల్లో తరచుగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100, 112 లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిమ్మప్ప ఈఓఆర్డీ పద్మ ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేదల భూములపై వైకాపా గద్దలు కన్నేశాయి

- ఏకంగా 411ఎకరాలకు ఎసరు పెట్టారు
- ఈ అరాచకానికి ముగింపు పలుకుదాం
- పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గంలో గతంలో పేదలకు పంచిన భూములపై వైకాపా గద్దలు కన్నేశాయని టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆరోపించారు. బత్తలపల్లి మండల కేంద్రంలోని మారుతినగర్ పరిసర ప్రాంతాల్లో జరిగిన బాబు ష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికీ వెళ్తూ మ్యానిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే అందులో ఉన్న పథకాల గురించి వివరించారు. ఏ ఇంట్లో ఎంత మందికి పథకాలు వచ్చే అవకాశం ఉందని.. రేపు టీడీపీ అధికారంలోకి వచ్చాక కలిగే లబ్ధి గురించి తెలియజేశారు. స్థానికులు శ్రీరామ్ దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజలు పడుతున్న కష్టాలు పరిష్కరించాల్సిన నేతలు.. భూములు కాజేయడంపై దృష్టిపెట్టారన్నారు. గుడ్ మార్నింగ్ కార్యక్రమం అంటూ ప్రతి రోజు తిరిగే ఎమ్మెల్యేకు ఇలాంటి సమస్యలు కనిపించడం లేదా అని నిలదీశారు. మరోవైపు బత్తలపల్లి, ధర్మవరం మండలాల్లో వైసీపీ నాయకులు ఏకంగా 411ఎకరాల భూములను కాజేసేందుకు కుట్ర పన్నారని శ్రీరామ్ ఆరోపించారు. గతంలో ఇక్కడ పేదలకు ఇచ్చిన భూమిని వారు సాగులో లేరన్న సాకు చూపి అధికారులు తిరిగి స్వాధీనం చేసుకున్నారన్నారు. కానీ వాటిని మళ్లీ వైసీపీ నాయకులకు కట్టబెట్టేందుకు ఒక ప్లాన్ ప్రకారం కథ నడిపారన్నారు. దీనిని కలెక్టర్ గుర్తించి.. తహసీల్దార్ కు నోటీసులు ఇస్తే కానీ ఈ విషయం బయటకు రాలేదన్నారు. అధికార పార్టీ నాయకుల భూదాహానికి హద్దే లేకుండా పోయిందని.. శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు ఇష్టం వచ్చినట్టు భూములు కాజేస్తే.. రేపు టీడీపీ అధికారంలోకి వచ్చాక విచారణ చేయించి తిరిగి స్వాధీనం చేసుకుంటుందన్నది మర్చిపోవద్దని హెచ్చరించారు. రైతులకు, పేదలకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. సంఘాల సూరి, తాళ్లూరి సతీష్, జాంపుల భాస్కర్, జొన్న గడ్డల రంగానాయుడు, చిరగారి సతీష్,రామానాయుడు, గడిపూటి రమణ,చల్ల అశోక్, గోనుగుంట్ల కిరణ్,మధు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమ నిర్వహణ దైవ సేవతో సమానం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అన్నదాన కార్యక్రమ నిర్వహణ దైవ సేవతో సమానమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని శివానగరంలో పురాతనమైన శ్రీ బచ్చు నాగంపల్లి కాశీ విశ్వనాథ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దంపతులు విచ్చేశారు. ఆలయ కమిటీ పెన్నెం గోపీనాథ్, ఆర్. ఆర్. రామచంద్ర, బాసిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు ఘనంగా స్వాగతం పలుకుతూ వారి పేరిటన ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే గుడి యొక్క విశిష్టతను ఆలయ కమిటీ సభ్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ కార్తీక చివరి మాసం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని దాతలు, కమిటీ ఆధ్వర్యంలో ఈ నిర్వహణ జరిగిందన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి రమారమి ఐదువేల మంది భక్తాదులు పాల్గొని అన్న ప్రసాదమును (అన్నదాన కార్యక్రమం) స్వీకరించడం జరిగిందన్నారు. ఈ అన్నదాన నిర్వహణ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆలయ కమిటీ వారిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, వార్డు కౌన్సిలర్లు, పట్టణ భక్తాదులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్ పేరిట యువతను మోసం చేసిన సీఎం

- బికె పార్థసారధి



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జీ బికె పార్థసారధి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జాబ్ క్యాలెండరు పేరిట యువతను, నిరుద్యోగులను నట్టేట ముంచారని తెలిపారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండరు విడుదల చేసి లక్షల ఉద్యోగాలను ఇస్తామని చెప్పి 2021-22వ సంవత్సరానికి కేవలం 10,143ఉద్యోగాలకు మాత్రమే జాబ్ క్యాలెండరు విడుదల చేశారు. 2020వ సంవత్సరానికి ప్రభుత్వ లెక్కల ప్రకారం 66,309 ఉద్యోగాల ఖాళీలు ఉండగా, 2021-22 వ సంవత్సరం కేవలం 10,143 ఉద్యోగాలకు జాబ్ క్యాలెండరు విడుదల చేసారు. జగన్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 5 సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటి ఒకే జాబ్ క్యాలెండరు విడుదల చేసి కేవలం 10,143 ఉద్యోగాలు ఇచ్చారు. ఎన్నికలు దగ్గర పడ్డాయని యువత, నిరుద్యోగులకు 897 గ్రూప్-2, 81 గ్రూప్-1 ఉద్యోగాలకు జాబ్ క్యాలెండరు విడుదల చేయడం విడ్డురంగా ఉందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ హయాములో పెనుకొండలో నిర్మించిన కియా కార్ల పరిశ్రమ వల్ల 15,000 ఉద్యోగాలు కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిది. కియా పరిశ్రమకు చెందిన అనుబంధ సంస్థలు పెనుకొండ పరిసర ప్రాంతాలకు వచ్చి ఉంటె దాదాపు 25,000 నుండి 30,000 ఉద్యోగాలు వచ్చేవని తెలిపారు. యువతకు జాబు రావాలంటే బాబు రావాలని, వచ్చే ఎన్నికల్లో యువత తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలపాలని కోరారు. నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా పరిపాలన సాగించారని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ఎన్నో పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయని తెలిపారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా
# నిలిచిన వ్యక్తి పరిటాల రవీంద్ర

-కన్వీనర్ సుధాకర్ శ్రీధర్ నాయుడు



**రామగిరి మేజర్ న్యూస్:** మాజీ మంత్రి కీర్తిశేషులు పరిటాల రవీంద్ర భౌతికంగా దూరమై నేటికి 7వేల రోజులు పూర్తి అయిన సందర్భంగా రామగిరి మండల కన్వీనర్ సుధాకర్ తెలుగు యువత అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు మంగళవారం పరిటాల రవీంద్ర ఘాటుకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిటాల రవీంద్ర భౌతికంగా దూరమైన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి అని ,మీ ఆశయాలను పరిటాల సునీతమ్మ పరిటాల శ్రీరాం రూపంలో కొనసాగిస్తాము అని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.

# సిఫారసు లేకుండా సంక్షేమ ప్రభుత్వ పథకాలు

-కన్వీనర్ సివి నారాయణరెడ్డి



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** గతంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలన్నా లబ్ధిదా రులు తీవ్ర ఇబ్బం దు లు ఎదుర్కొనే వారని, ప్రస్తుతం ఎటువంటి సిఫారసులు లేకుండా అర్హత ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యం లోని రాష్ట్ర ప్రభుత్వానికి చెందుతుందన్నారు. మంగళ వారం మండల పరిధిలోని మర్తాడు గ్రామంలో నిర్వహిం చిన వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ సివి నారాయణరెడ్డి తెలిపారు. మహిళా సాధికారత కోసం రుణ భూమిలో ఉన్న మహి ళా పొదుపు సంఘాల రుణ భారం తగ్గించడా నికి విడతల వారీగా రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో సచివాల యాల కార్యదర్శి భాస్కర్, మండల ఉపాధ్యక్షులు కృష్ణమ్మ వెంకటేశ్వర రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ఎంపీ టీసీ వెంగల్ రెడ్డి, మండల కో ఆప్షన్ నెంబర్ చిన్న బాల ముని, పలురు వైకాపా నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

## తెదేపా మైనార్టీ యువ నాయకుడి
# ఆధ్వర్యంలో అయ్యప్పలకు భిక్ష

-ముఖ్య అతిథిగా పాల్గొన్న బికె పార్థసారథి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** కార్తీక మాసంలో అయ్యప్ప స్వామి దీక్షను చేపట్టిన అయ్యప్పలకు తేదేపా మైనార్టీ యువ నాయకుడు ఉమర్ ఖాన్ ఆధ్వర్యంలో బిక్షా కార్యక్రమాన్ని చేపట్టారు. చిత్రావతి నది ఒడ్డున అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలధారణ స్వాములకు నిత్యం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షుడు, పెనుకొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి ముఖ్య అతిథిగా పాల్గోనడానికి విచ్చేయగా ఉమర్ ఖాన్ ఆధ్వర్యంలో పార్థసారథికి బాజా భజంత్రీలతో స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గోని అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాల అనే భావన లేకుండా మైనార్టీ నాయకుడు ఉమర్ ఖాన్ అయ్యప్పలకు బిక్షా కార్యక్రమం చేపట్టడం ఆనందదాయకమని దీనిని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థ రెడ్డి, సుబ్బరాయుడు, రామ్మోహన్, శ్రీనివాసులు, కన్నారనెడ్డి, వేణుగోపాల్, రామ్మోహన్, అజమతుల్లా, శ్రీనివాసులతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# రొద్దం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం పోలీస్ స్టేషన్‌ను మంగళవారం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ కు సంబంధించిన స్థలం హద్దులను పరిశీలించారు. పలు రికార్డులు పరిశీలించి స్టేషన్లకు వచ్చే పిటీషనర్ పట్ల మర్యాదగా వ్యవహరిం చాలని సూచించారు. ఇసుక అక్రమ మద్యం, పేకాట, మట్కా, వాటిపై నిఘా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ డిఎస్పి హుస్సేన్ పీరా, సిఐ రాజా రమేష్, సోమందేపల్లి ఎస్ఐ విజయ్ కుమార్, ఎస్సై వలి భాష ఉన్నారు.

## హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్‌లో
# ఓపి సేవలు ప్రారంభించాలి

- డా ఎస్వీ కృష్ణారెడ్డి



**రొద్దం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. ఎస్వీ కృష్ణారెడ్డి కొత్తగా మంజూరైన పెద్దమంతురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ నందు ఓపి సేవలు ప్రారంభించాలని తెలియజేయడం జరిగినది. ఈ అవకాశాన్ని పెద్దమంతురు సచివాలయ పరిసర పెనుకొండ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ మంజువాణితో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించినారు. అనంతరం రొద్దం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జరుగుచున్న ఆశా సమావేశానికి హాజరై ఆసాలను ఉద్దేశించి హెచ్‌బిఎన్‌సి, అదనపు ఆహారము గురించి, ఎఎన్ ఆర్సి రిజిస్ట్రేషన్ ల గురించి ఇప్పుడు జరుగుచున్న మిషన్ ఇంద్రధనస్సు వ్యాక్సినేషన్ గురించి క్షుణ్ణంగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిడిఓ డాక్టర్ సి.ఎస్ సోమశేఖర్, డాక్టర్ రమ్య, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డిపిఎమ్ఓ నాగరాజు, ఎస్ఆర్ అసిస్టెంట్ బాబా ఫక్రుద్దీన్, పెద్దమంతురు సచివాలయ సెక్రటరీ కె బాబు, మరియు వైద్యఆరోగ్య సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## హక్కుల సాధనకై అంగన్వాడీల నిరసన..

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** తమ న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించాలని, మంగళవారం సిఐటి యూ ఆధ్వర్యంలో అంగన్వాడీలు ఎంబి క్రాస్ సిడిపిఓ ఆఫీస్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. వీరికి, సిఐటియు మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగ న్వాడీలకు కనీస



వేతనం 26 వేలు చెల్లించాలని, మినీ అంగన్వాడి కార్యక ర్తలను మెయిన్ అంగన్వాడి కార్యకర్త లుగా గుర్తించి, పదవి విరమణ వసతులు ఐదు లక్షల వరకు పెంచాలని, అదేవి ధంగా బీమా కల్పిం చాలని, అద ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరిం చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, శ్రీరాములు, రమణ, కుళ్లాయప్ప, తోపాటు అంగన్వాడి యూనియన్ నాయకురాలు, మణిమాల, విమలమ్మ, ఆదిలక్ష్మి,, రంగమ్మ తోపాటు పలువురు ఉన్నారు.

## ఆర్టీసీ డిపో ఎదుట కార్మికుల ధర్నా..

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు సమస్యల పరిష్కారం కొరకు ధర్నా నిర్వహించారు. మంగళవారం డిపో అధ్యక్షులు శివ శంకర ఆధ్వర్యంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న



సమస్యలపై, యాజమాన్యం మొండి వైఖరికి నిరసనగా ఉద్యమ కార్యాచరణలో భాగంగా గేట్ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ వైస్ ప్రెసిడెంట్ శంకర్, జోనల్ జాయింట్ సెక్రెటరీ శ్రీరామ్ నాయక్, సత్య సాయి జిల్లా కార్యదర్శి షబ్బీర్ మాట్లాడుతూ 2017 నుంచి పిఆర్సి ఆరియర్స్ ఇవ్వాలని, లీవ్ ఎన్కాష్మెంట్ ఇవ్వాలని, ఎస్ ఆర్ బి ఎస్, ఎస్ బి టి డబ్బులు ఇవ్వాలని, 2022 సెప్టెంబర్ నుండి రావలసిన నెలవారీ ఇన్సెంటివ్ ఇవ్వాలని, సకాలంలో ఇంక్రిమెంట్ కలపాలని, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, అన్ని కేటగిరీలలో ఖాళీలను ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని, గ్యారేజీలో నార్మ్స్ ప్రకారం స్టాఫ్ పొజిషన్ తెప్పించాలనే డిమాండ్లతో ధర్నా నిర్వహించారు.

## అలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె



కదిరి, మేజర్న్యూస్: జీడిఎస్ పీజేసీఏ కేంద్ర సంఘాల పిలుపు మేరకు 7వ వేతన కమిటిలో అమలు కాని అంశాలపై నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం కదిరి పట్టణంలోని సబ్ పోస్టాఫీస్ కార్యాలయం వద్ద తపాల శాఖ ఉద్యోగులు సమ్మె చేపట్టారు. తమ న్యాయమైన డిమాండ్లు అయిన సివిల్ సర్వెంట్ హోదా ఇవ్వాలని, 8 గంటలు పని కల్పించాలి, అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ రూ. 5లక్షలకు పెంచాలి, కమలేష్ చంద్ర కమిటి సిఫార్స్ చేసిన బంచింగ్ అమలు చేయాలి, జీడీఎస్ కాంట్రిబూషన్ 10శాతం, డిపార్ట్మెంట్ 10 శాతం కాంట్రిబూషన్ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు డాక్ సేవక్లు నబీరసూల్, జి. సాంబశివ, యం. రామచంద్ర, వివేక్రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## 'సూర్య' కథనానికి స్పందన

### – పైప్ లైన్ మరమ్మతు.. మురుగు తొలగింపు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పీకొట్టిపల్లి గ్రామంలో పైపులైను పగిలిపోవడంతో నిరంత సిమెంట్ రోడ్డుపై పారుతుంది. దీనితో గ్రామంలోని వృద్ధులు చిన్నపిల్లలు పాచి పట్టిన ఆ రోడ్డుపై వెళ్లి ఇబ్బందులు పాలయ్యారు. ఈ విషయంపై మంగళవారం సూర్య దినపత్రికలో ప్రచురించిన 'పట్టించుకోండి సారూ...' అన్న కథనానికి ఎంపీడీవో శకుంతల స్పందిం చారు. పైప్లైన్ పైపులైన్ కు వెంటనే మరమ్మ తులు చేయడంతో పాటు రోడ్డుపై పేరుకు పోయిన మురుగును తొలగిం చాలని పంచాయితీ కార్యదర్శి నరేష్ కు ఆదేశించారు. వెంటనే పనులు చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. సమస్యను పరిష్కరించిన సూర్య దినపత్రికకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు.

## విభిన్న ప్రతిభావంతులు అన్ని రంగాలలో రాణించాలి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :

మండల కేంద్రంలోని షాదీ మహాల్ నందు మంగళవారం ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా మండలంలోని వినాయక విభిన్న ప్రతిభావంతుల మండల సమైక్య ఆధ్వర్యంలో ఘనం గా వికలాంగుల దినోత్స వాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డిటి సంస్థ రీజినల్ డైరెక్టర్ శాంతమ్మ ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి ప్రపంచంలో సకలాం గులతో పాటు, విభిన్న ప్రతిభావంతులు కూడా, తమ కాళ్లపై తాము నిలబడి, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో రావలసిన సౌకర్యాలను పొందు తూ తమ హక్కులను సాధించుకుంటున్నందుకు, సంస్థ తరపున నా తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. గతంలో విభిన్న ప్రతిభావంతులు మానసికంగా ఇబ్బంది పడుతూ సమస్యలు ఎదుర్కొనేవారు. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ వీరు సమస్యలు తెలు సుకుని, అన్ని విధాలుగా ఆర్డిటి సంస్థ ద్వారా అనేక విధాలుగా సహాయం అందించా రని ఆమె గుర్తు చేశా రు. అలాగే సమాజ సేవకులు, టైలర్ నిజం, సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ, ఆర్డిటి సంస్థ అందించే సహాయంతో దివ్యాంగులు బ్రతుకులు మెరుగుపరుచుకుంటున్నారని వారు కొనియాడారు. ఆర్డిటి సంస్థ



ద్వారా మన జిల్లాలో, విద్య, వైద్యం, గృహ నిర్మాణం, వ్యవసా యం, లాంటి ఎన్నో అభివృద్ధి పనులు అందించారని సమస్త గురించి వారు పేర్కొన్నారు. అనం తరం దాత, సామ కూటి ఆదినారాయణ, 160 మందికి వస్త్ర దానం చేశారు. అంత కుముందు ఆర్డిటి సిబ్బంది, దివ్యాంగులు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశానికి వచ్చిన వారికి భోజ నాలు ఏర్పాటు చేశా రు. ఈ కార్యక్రమంలో, ఏటీఎం, వన్నూరప్ప, జీవో గీత, సీవో లు నాగరాజు, రోజా రాణి, తో పాటు పెద్దలు, జయచంద్ర, వెలుగు సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవాలయానికి ఎల్ఈడి లైట్లు వితరణ

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దొన్నికోట గ్రామ పంచాయతీలోనే సుబ్బ రాయునిపల్లి లో ఆంజనేయస్వామి



దేవాలయానికి ఎల్ఈ డీ లైట్లు పూజారి రమణానంద స్వామి కి దొన్నికోట గ్రామానికి చెందిన రాగినేని వెంకటశివ నాయుడు ఆధ్వర్యంలో అందజే యడం జరిగింది. దీంతో గ్రామస్తులు ఆలయ పూజారి కృతజ్ఞతలు తెలియ జేశారు. గ్రామానికి చెందిన మహేంద్ర నాయుడు, రామకృష్ణ నాయుడు, గంగి నాయుడు, సుబ్బన్న, శివయ్య నాయుడు, రామ్మోహన్, రామకృష్ణ ,గంగన్న తదితరులు ఉన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



అమడగూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గాజులపల్లి సమీ పంలో ఉన్న శ్రీ మాతృ శ్రీ వృద్ధాశ్ర మంలో ని వృద్ధుల కు హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సహకా రంతో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. రవి నాయక్ మాట్లాడు తూ ఆశ్రమంలో ఉన్న వృద్ధులకి చలికాలంలో దుప్పట్లు సౌకర్యవం తంగా ఉంటుందని భావించి దాత రాధిక క్యాతం,శ్రావణ ముం దుకువచ్చి దుప్పట్లు అందజేశారు. రాధిక, శ్రావణ లకి ట్రస్ట్ సభ్యులు,ఆశ్రమ నిర్వాహకులు అరుణ జ్యోతి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆలయ స్థలం కోసం వినతి

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రములోని అయ్యప్ప స్వామి మాలదారులు గురు స్వామి రొద్దం మనో హర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ రవికు మార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం స్వాములు మాట్లాడుతూ ప్రతి యేటా 180నుండీ 200వరకు అయ్యప్ప దీక్ష చేస్తున్నా రని, ఆలయనిర్మాణనికీ ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో మాలదారులు అశోక్, రామంజి, రాజు, చలపతి, అంజి, చందు, వన్నప్ప, ఓబులేసు, తదిత రులు పాల్గొన్నారు.



## కరువు భత్యం సొమ్ము వెంటనే చెల్లించండి

**కదిరి, మేజర్ న్యూస్ :**

కదిరి డిపో నందు అధ్యక్షుడు రామకృష్ణ నేతృత్వం లో నేషనల్ మజ్దూర్ యూనిటి అసోషియేషన్ నాయ కులు పెద్దఎత్తున ధర్నా కార్యక్రమము చేపట్టారు. టీ. విరామసమయములో



వందమంది కదిరి డిపోఉద్యోగులు ఎర్ర బ్యాడ్జిలు ధరించి, కాగడా జెండాలతో గేట్ మీటింగ్ నిర్వహించి, నినాదాలు చేశారు. ఉపాధ్యక్షులు హరి మోహన్, ఎన్.వి. రమణ, రీజియన్ అధ్యక్షులు అశ్వర్థమ య్య లు మాట్లాడు తూ 2020 నుండి 2023 వరకు లీవ్ ఎన్-క్యాష్ మెంట్ డబ్బులు, నైట్ అవుట్ అలవెన్సులు, ఇన్-సెంటివ్లు, ఇంటి అద్దె బకాయిలు చెల్లిం చాలని, ఓల్డ్ ఫించన్ అమలు చేయాలని, క్రమశిక్షణా చర్యలు సర్క్యులర్ 1/19 మేరకు చేపట్టాలని, కారుణ్య నియమకాలు ఇవ్వాలని, పదోన్న తులు కల్పించాలని, కొత్తబస్సులు తెప్పిం చాలని, డ్రైవర్లపై వేధింపులు ఆపాలని, మహిళలకు పిల్లల సంరక్షన లీవులు ఇవ్వాలన్నారు. గ్యారేజి ఉద్యోగులకు పనిముట్లు తెప్పించా లని, విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని, బస్సులను మంచి కండిషన్ లో ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సెక్రటరీ బైరిశెట్టి, గంగన్న, డి.లక్ష్మీనా రాయణ, ప్రసన్న, రామచంద్ర, సుబ్బరాయుడు, శ్రీనివాసులు, మల్లికా ర్జున, గోపాల్ నాయక్, జీవ్లా నాయక్,పుల్లా రెడ్డి, బాష, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి మాదిరి ప్రశ్న పత్రాలు ఆవిష్కరణ

కదిరి, మేజర్ న్యూస్ :

కదిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో యుటి ఎఫ్ ఉపాధ్యాయ సంఘం రూపొందిం చిన పదవ తరగతి మాదిరి ప్రశ్న పత్రాల పుస్తకాలను రోటరీ క్లబ్ సెక్రటరీ



తాయి నితిన్, గ్రూప్ ఫార్మేషన్ ఆఫ్ రోటరీ క్లబ్ రాష్ట్ర అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, మహే శ్వర్ రెడ్డి యూటీఎఫ్ జిల్లా కోశాధికారి శ్రీనివాసులు జిల్లా కార్యదర్శులు తాహిర్ వలి వై వి సుబ్బా రెడ్డిలు ఆవిష్క రించారు. ఈ ప్రశ్న పత్రాల పుస్తకాలు పదో తరగతి విద్యార్థులు ఎంతగానో ఉపయోగ పడతాయని, 20 సంవత్సరాల పైన అనుభవం గల ప్రభుత్వ ఉపాధ్యా యులు చే రూపొందిం చబడిన ఈ పుస్తకాలలో ప్రశ్నలతో పాటు జవాబులు కూడా ఇవ్వడం జరిగింద న్నారు.ఈ పుస్తకాలను ఉపయోగించడం వలన రాబోయే పదవ తరగతి పరీక్షలలో 80 శాతం ప్రశ్నలు వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ పుస్తకాలు గత 25 సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేయబడుతున్నాయి. మన కదిరి ప్రాంతంలో గత ఆరు సంవత్సరాల నుండి రోటరీ క్లబ్ సభ్యులు మరియు ఉపాధ్యాయులు భార్గవ, కిషోర్, వెంగ మ నాయుడు, జబిఉ ల్లా, బ్రహ్మేంద్ర, కాజా మొహియుద్దీన్, రమణ నాయక్, మహబూబ్ బాషా, సుధాకర్, సభ్యుల పలు పాఠశాలలకు ఉచితముగా అందజే యడం జరుగుతుందని తెలిపారు. చదువులో వెనకబడిన విద్యార్థులకు ఇది ఒక కరదీపికగా ఉపయో గపడుతుందని తెలియజేశారు. విద్యార్థులు ఈ పుస్తకాలను చక్కగా వినియోగిం చుకుని మంచి ఫలితాలు సాధించాలని వారు ఆకాంక్షిం చారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం స్వాధీనం..

**– ఆరుగురు అరెస్ట్.. ఐచర్ వాహనం కారు, రూ. 35,050 నగదు సీజ్**

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** గోవా నుండి అక్రమంగా మద్యం తరలించి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తున్న ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి ఐచర్ వాహనం కారు, రూ. 35,050 నగదు సీజ్ చేశారు. బత్తలపల్లి మండలము, ఈదురు ముస్టురు గ్రామానికి చెందిన రవితేజ, పి. చింతర్లపల్లి గ్రామము, పుట్లూరు మండలమునకు చెందిన రామాంజినిరెడ్డి, తాడిపత్రి టౌన్ లో వుంటున్న దూదేకుల కుళ్ళాయిస్వామి ముగ్గురు కలిసి గోవా నుండి అక్రమముగా మద్యము తరలించి అక్రమ లాబర్జన చేయాలనే ఉద్దేశముతో ఇప్పటికి రెండు నెలల క్రితం ఒక సెకండ్ హ్యాండిల్ అయిచర్ వాహనము కొని, సదరు వాహనములో బళ్ళారి, హెూస్పెట్, ధార్వాడ్, రామ్ నగర్ మీదుగా గోవా వెళ్ళి, గోవాలో ఎమ్మార్పీ ధరకు అనగా ఒక ఫుల్ బాటిల్ రూ.270 కొని వారు కొన్న అయిచర్ వాహనములో ప్లాస్టిక్ సంచులలో నింపిన కోడి పెంట ప్యాకెట్ లు వేసి ఎవ్వరికీ అనుమానము రాకుండా కోడి పెంట పాకెట్ల అడుగు బాగమున మద్యము బాటిల్స్ కలిగిన అట్ట పెట్టెలను పెట్టి, రహస్యముగా అనంతపురమునకు తరలించి, సదరు మద్యమును అనంతపురము టౌన్, తాడిపత్రి ధర్మవరం టౌన్ ల లో వారికి తెలిసిన చన్నా జయచంద్రప్రతాప్, కే. షాహిద్ ఖాన్, లోచర్ల హరికృష్ణ ల ద్వారా ఒక్కొక్క బాటిల్ మద్యము రూ.500 అమ్ముతు అక్రమ లాబాలు గడిస్తున్నారు. అంతేకాకుండా, సదరు వ్యక్తులు మద్యము తరలించే సమయములో పోలీసు వారికి పట్టుబడకుండా వుండేందుకుగాను, ముందు పోలీసు వారు వున్న లేనిది చూచి రూట్ క్లియరెన్స్ ఇవ్వడానికి ఇద్దరు వ్యక్తులు ముందర మారుతీ స్విఫ్ట్ కారులో ప్రయాణిస్తూ వారి వెనుక వస్తున్న మద్యము రవాణా చేసే, అయిచర్ వాహనములో వారికి సమాచారము చేరవేస్తూ గుట్టు చప్పుడు కాకుండా అక్రమ మద్యము వ్యాపారము చేస్తున్నట్లు విచారణలో నిందితులు ఒప్పుకున్నట్టు పోలీసులు తెలిపారు. అక్రమ మద్యము విక్రయాలపై నిఘా వుంచిన అనంతపురము జిల్లా



ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు, అనంతపురము జిల్లా సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ సమక్ష్యములో, అనంతపురము అర్బన్ డి.ఎస్.పి జి. ప్రసాద రెడ్డి పర్యవేక్షణలో అనంతపురము 1 టౌన్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ వి . రెడ్డప్ప, ఎస్సై సుధాకర్ యాదవ్ వారి సిబ్బందితో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిఘా వేశారు. ఈ క్రమంలో రాబడిన సమాచారం మేరకు సోమవారం మధ్యహ్నము 3 గంటల సమయములో అనంతపురము టౌన్, చెరువు కట్ట వద్ద అరెస్టు, చేసి వారి నుండి ఒక అయిచర్ వాహనము, ఒక కారు, నగదు రూ.35050/- 750 ఎమ్మెల్ పరిమాణము గల 222 మన్షన్ హౌస్ మద్యము బాటిల్స్, 90 ఎంఎల్ పరిమాణము గల 34 క్వార్టర్ బాటిల్స్ స్వాదీనము చేసుకున్నారు.




జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## లేపాక్షి బీసీ కాలనీలో
# సిమెంట్ రోడ్ నిర్మాణం

లేపాక్షి మేజర్ న్యూస్: హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు టిడిపి రాజ్యసభ సభ్యుడు కనక మెడల మేడల రవికుమార్ నిధులు రూ.3 లక్షలతో లేపాక్షి బీసీ



కాలనీలో మంగళవారం సిమెంట్ రోడ్ నిర్మాణ పనులు చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా రాకపోకలకు రహదారి సక్రమంగా లేకపోవడం తో ఆ ప్రాంత ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను స్థానిక టిడిపి నాయకులు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు, ఎమ్మెల్యే వెంటనే రాజ్యసభ సభ్యుడు కనికి మేడల రవి కుమార్ తో చర్చించారు, ఆయన నిధుల లో 3 లక్షల రూపాయలు సిమెంట్ రోడ్డుకు మంజూరు చేయడం జరిగింది. సిమెంట్ రోడ్ నిర్మాణ పనులను స్థానిక టిడిపి నాయకులు మండల కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్, ఎన్ బి కే మూర్తి పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. రాజ్యసభ సభ్యుడు నిధులతో సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేయడం చాలా సంతోషమని ఇందుకు ఎమ్మెల్యే తో పాటు రాజ్యసభ సభ్యుడు కు బీసీ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# అవినీతి అధికారులపై చర్యలు తీసుకోరా?

**అనంతపురం మేజర్ న్యూస్ :** కొంతమంది ఉద్యోగస్తులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ పాడింది ఆట పాడింది పాటల వ్యవహరిస్తూ మామూలు మత్తులో మునిగి తేలుతున్నారని ప్రజలు రైతులు కొన్ని ఏళ్ళుగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడో కాదు సుమా ఇది గుంతకల్లు నియోజకవర్గం పామిడి తాసిల్దార్ కార్యాలయంలో ఒక విఆర్ఓ, నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం అసైన్మెంట్ కమిటీలో ఇస్తానుసారంగా వ్యవహరించి మామూలు తీసుకొని సాగులో లేకున్నా పట్టాలు ఇచ్చారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఆ విఆర్ఓ ఆ గ్రామంలో ఎంతోమందికి తలారిని అడ్డం పెట్టుకొని దొంగ పట్టాలు ఇచ్చేంతవరకు లక్షల్లో సంపాదించుకున్నారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. ఇంత జరుగుతున్న ఆ అధికారిపై చర్యలు తీసుకోకుండా పై అధికారులు ఎందుకు ఉన్నారో అర్థం కావడం లేదని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఆ అవినీతి అధికారిపై గ్రామస్తులు గతంలో ఎన్ని సార్లు పై,అధికారులు, చర్యలు తీసుకోమని చెప్పిన తూతూ మంత్రంగా తనిఖీలు చేసి వదిలేసారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. అదే గ్రామస్తులు కొంతమంది మేజర్ న్యూస్ కి ఆధారాల తొ,సహా, అంతే కాదు సుమ ఆ గ్రామంలో రైతుకి భూమి ఉన్న భూమి లేదని ఇచ్చారు, ముద్రించాలని మేజర్ నుంచి తెలియజేశారు.

## సర్వేయర్‌ను దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలని
# తహశీల్దార్, సీఐకి వినతి



నల్లమాడ, మేజర్ న్యూస్ : సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న సర్వేర్ అపర్ణాను చెరువువాండ్లపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అసభ్య కరంగా దూషించాడని అదేవి ధంగా విధులకు ఆటం కం కల్పించాడని సోమవారం తహశీల్దార్ కార్యాలయం జరిగిన సంఘటన కు నిరసనగా అతనిపై చర్యలు తీసుకోవాలని కోరు తూ మంగళవారం తహశీల్దార్ దేవేందర్ నాయక్ మండల సర్వేల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశా రు. అతనిపై వెంటనే చర్యలు తీసుకుని శిక్షించాలని సీఐ రాజేంద్రనాథ్ యాదవ్‌కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ విధి నిర్వహ ణలో ప్రభుత్వ నియ మ నిబంధనల ప్రకారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తమ విధులు నిర్వహిస్తా మని అలాకాకుండా ఏకపక్షంగా వారికి అనుకూలంగా సర్వే నిర్వహించి రికార్డులు ఏర్పాటు చేయాలని దూషించడం జరిగిందని ఆ వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకునే వరకు మండలంలో సర్వేర్లు వివిధ రకాలు గా నిరసన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండ ల సర్వేయర్ అంజనాదేవి సచివాలయాల సర్వేర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో 48మంది కుటుంబాలకు వైయస్సార్ ప్రమాద బీమా లబ్ధి

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా 2023లో ప్రమాదవశాత్తు మృతి చెందిన 48 కుటుంబాలకు ప్రభుత్వం వైయస్సార్ భీమ క్రింద లబ్ధి చేకూరినట్లు డి ఆర్ డి ఏ పి డి నరసయ్య తెలిపారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ వివిధ రకాలుగా మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు లక్షలు నేరుగా ఆయా కుటుంబాల వారి ఖాతాలో ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. గతంలో ప్రమాద బీమా ఎల్ఐసి ద్వారా బీమా చెల్లించే వారన్నారు. అయితే ఆ కంపెనీ సంవత్సరాలుగా క్లైములు పెండింగ్లో పెడుతుండడంతో ఆ కంపెనీ పై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వమే నేరుగా భీమ పరిహారం బాధితుల కుటుంబాలకు నేరుగా జమ చేస్తోందన్నారు. క్లైములు తగిన రీతిలో పంపిన 15 రోజులకే బీమా పంపిణీ చేయడం జరుగుతోందన్నారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు

# జనవరి 6న జేఎన్టీయూ 13వ స్నాతకోత్సవం

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** జేఎన్టీయూ అనంతపురము విశ్వ విద్యాలయంలో 13వ స్నాతకో త్సవాన్ని 2024 జనవరి 6న ఉదయం 11.00



గంటలకు నిర్వహి స్తున్నట్లు ఉపకులపతి ఆచార్య జి.రంగ జనార్ధన మం గళవారం ఒక ప్రకటనలో తెలి పారు. ఈ మేరకు గౌరవ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్న ర్ కులపతి కార్యాలయం నుండి ఉత్తర్వులు అందాయని ఉపకులపతి తెలిపారు. స్నాతకోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు ను చేస్తు న్నామని, వాటికీ సంబంధించిన వివిధ కమిటీల ను ఏర్పాట్లు చేశా మని, స్నాతో కోత్సవం యూనివర్సిటీకి ఒక పండుగ లాంటిదని ఉపకులపతి తెలిపారు. ఈ స్నాతకోత్సవంలో ఫిహేచ్.డి. పట్టాలు, గోల్డ్ మెడల్స్ ను అందజేస్తున్నామని, విద్యార్థులు ఉదయం 9.30 గంటలలోపు ఆడిటోరియమునకు చేరుకోవాలని తెలిపారు. స్నాతకోత్సవానికి అనుమతి ఇచ్చినందుకు గవర్నర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పంచాయతీరాజ్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపీ తలారి రంగయ్య

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :న్యూ ఢిల్లీ లోని పార్లమెంట్ భవనం లో మంగళవారం జరిగిన కేంద్ర గ్రామీణాభివృద్ధి , పంచాయితీ రాజ్ శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో అనంతపురం ఎంపీ డా.తలారిబిరంగయ్య పాల్గొన్నారు. ఈ సమావేశంలో గ్రామీణ అభివృద్ధిపై మాట్లాడారు.



# వినూత్న రీతిలో అవుట్ సోర్సింగ్ కార్మికుల నిరసన

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** జగనన్న అవుట్సోర్సింగ్ కార్మికుల కిచ్చిన వాగ్దానం అమలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా సోమ, మంగళ వారాల్లో మున్సిపల్ కార్మికుల ధర్నాలు, వంటా వార్పు కార్యక్రమాలు వినూత్నంగా తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి నామాల నాగార్జున, సీనియర్ నాయకులు ఎస్హెచ్ భాష, వెంకటస్వామి, పారిశుద్ధ్య కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ పట్టణాలు నగరాలు పరిశుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని పరిరక్షిస్తున్న దళిత, గిరిజన, బలహీన వర్గాలకు చెందిన మున్సిపల్ పారిశుద్ధ్య, మరియు ఇంజనీరింగ్ కార్మికులకు జగనన్న ఇచ్చిన హామీల మేరకు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎ పి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులపాటు చేస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయం వద్దనుండి కళా జ్యోతి సర్కిల్ కాలేజీ సర్కిల్ మీదుగా ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగరాల సుందరీకరణ, అమృత పట్టణాలు, స్వచ్ఛ భారత్ వంటి ఆకర్షణీయమైన పేర్లు పెట్టి కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తున్నాయి తప్ప మున్సిపల్, గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను గాలికి వదిలేస్తున్నారు అని మండిపడ్డారు. చాలీ చాలని వేతనాలతో కుటుంబాలు గడవక అవస్తలు పడుతున్నా పట్టించుకునే దిక్కులేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వచ్చిన 6నెలల్లో కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాల పర్మినెంట్ చేస్తామన్న వాగ్దానాలను గత




నాలుగేళ్లుగా తుంగలో తొక్కడం మల్ల నేడు వారి జీవన పరిస్థితులు అగమ్య గోచరంగా మారాయని తెలిపారు. హామీలను అమలు చేయాలని కోరుతుంటే పోలీసుల నిర్బంధాన్ని ప్రయోగించి. అక్రమ కేసులు బనయించడం ఎంతవరకు సమంజసం అని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులకు ఆదాయ పరిమితి తో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్న వాగ్దానం అటకెక్కించారు అని మండిపడ్డారు. 2022 జూలై లో జరిగిన సమ్మె సందర్భంగా ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు, అమలు చేస్తామన్న వాగ్ధానాలు నేటికీ ఆచరణకు నోచుకోలేకపోవడం దారుణమన్నారు. దళారీ వ్యవస్థ కు తమ పాలనలో స్థానం లేదన్నా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో క్లాప్ ఆటోలను దళారీలకు అప్పగించి క్లాప్ డ్రైవర్ల కు జిఓ ఎం ఎస్ నెంబర్ 7 ప్రకారం రూ.18500ల జీతం ఇవ్వకుండా కేవలం 10 వేల నుండి 12వేలు మాత్రమే ఇచ్చి శ్రమ దోపిడి చేయడం సరైన పద్ధతి కాదని తెలిపారు. పర్మినెంట్ సిబ్బందికి సిపిఎస్ రద్దు, ఓ పి ఎస్ అమలు వాగ్దానానికి తూట్లు పొడిచారు అని, సరెండర్ లీవులు, డిఏ బకాయిల దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వెంకటస్వామి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మిక సంఘం నాయకులు, కార్మికులు, ఇంజనీరింగ్ సెక్షన్ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# చట్టాన్ని చేతుల్లోకి తీసుకోరాదు

**- తహశీల్దారు, ఎఎస్పై**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పాలసముద్రం గ్రామంలో పేదల గుడిసెల స్థలాల వద్దకు తహశీల్దార్ మరియు ఎఎస్పై తమ సిబ్బందితో చేరుకొని సిపిఎం నాయకులు పేదలతో మాట్లాడుతూ చట్ట విరుద్ధ పనులు, ఆక్రమణలు ద్వారా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోరాదని హెచ్చరించారు. జోక్యం చేసుకున్న పేదలు మాట్లాడుతూ పెద్ద పెద్ద నాయకులు, భూస్వాములు ఆక్రమించుకొని ఇల్లు కట్టుకొని బాడుగలుకి ఇచ్చి వేలాది రూపాయలు సంపాదిస్తుంటే పట్టించుకోని అధికారులు, పేదలు తలదాచుకోవడానికి సెంటు స్థలంలో గుడిసెలు వేసుకుంటుంటే మమ్మల్ని దోషులుగా చిత్రీకరించి కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని, వ్యక్తిగత అర్జీలు ఇచ్చి మూడు నెలల అవుతున్న ఇంతవరకు ఆన్లైన్ నమోదు చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ మీరు తప్పు చేయడం చట్టపరిధిలోకి రాదా అని ప్రశ్నించడం జరిగింది. పేదలుగా గూడు కోసం స్థలాలలో గుడిసెలు వేసుకుంటే అది తప్పే అయితే మొత్తం అందరి మీద ఒకే రకమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ వారిని కోరారు. అనంతరం తహశీల్దార్ వారు మాట్లాడుతూ కచ్చితంగా అర్హులైన ప్రతి ఒక్కరికి



న్యాయం చేస్తామని గుడిసెలు తొలగించాలని కోరగా మాకు అర్హులుగా గుర్తించి ఎండార్స్మెంట్ ద్వారా రాతపూర్వకంగా ఇచ్చినప్పుడే మేము ఖాళీ చేస్తామని అప్పటివరకు ఇక్కడే ఉంటామని చెప్పడం జరిగింది. గత్యంతరం లేక తహసిల్దార్ వెనక్కి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అన్నమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశులు, సిపిఎం పార్టీ మండల నాయకులు కొండా వెంకటేశులు, పేద ప్రజలు ప్యారి మా అశ్విని, నారాయణ, రామ లక్ష్మమ్మ, వెంకట లక్ష్మమ్మ, లక్ష్మీదేవి, గంగమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

## చట్ట ప్రకారమే

# భూ పంపిణీ చేశాం

**- తహశీల్దార్ యుగేశ్వరి దేవి**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ నియమ నిబంధనలు, చట్టం ప్రకారమే ఎనిమిదవ విడత భూ పంపిణీ చేయడం జరిగిందని తహసిల్దార్ యుగేశ్వరి దేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓ దినపత్రికలో "భారీ భూ పందేరం" అంటూ అసత్య ప్రచారంతో కూడిన కథనాన్ని కల్పించడం జరిగిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆర్డీఓ ఆదేశాలు ప్రకారమే తాను చట్టపరంగా విచారణ చేపట్టి భూ పంపిణీ చేయడం జరిగిందని, ఇందులో ఎటువంటి అక్రమాలు, అన్యాయాలు జరగలేదని వారు స్పష్టం చేశారు. 2022 సెప్టెంబర్ లో అర్హులైన శివాజీ జమేదారులకు 8వ విడత భూ పంపిణీ కింద సాగు పంపిణీ చేయమని జిల్లా యంత్రాంగం ఆదేశించడంతో గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వ భూమిలో సాగులో ఉన్న శివాయిజ మేధారులను గుర్తించామన్నారు. ఈ గ్రామ సభలో కొందరు రైతులు తాము ప్రభుత్వ భూముల్లో సాగులో ఉన్నామని కానీ సదరు భూమిని ఇంతకు మునుపు వేరే వారికి డీ పట్టాలు ఇచ్చారని చెప్పడం జరిగిందన్నారు. దీంతో పట్టా షరతులు ఉల్లంఘన కింద తమకు హక్కు కల్పించాలని కోరడం జరిగిందన్నారు. తదుపరి అప్పటి ఆర్డీఓ దృష్టికి తీసుకుని వెళ్ళగా అసైన్మెంట్ బదిలీ నిషేధ చట్టం మేరకు సదరు భూములు స్వాధీనం చేసుకొని సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వడం జరిగిందని, ఈ కార్యక్రమం అంతా కలెక్టర్ ఆదేశాల మేరకే తాను విధులు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఓ దినపత్రికలో అవాస్తాల కథనం ప్రచురించడం విచారకరమని, వివరణ లేకుండా ఇటువంటి కథనాలు రాయడం సరైన పద్ధతి కాదని, కక్ష సాధింపు ధోరణితో ఒక దళిత మహిళ అధికా రినిగా వేధించడం సమంజసం కాదని వారు తెలిపారు.



## చేనేత నాయకుడు సి.మార్కండేయకు

# మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం, శాంతినగర్ పట్టణానికి చెందిన చేనేత కార్మిక యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిప్పల మార్కండేయ చేనేత రంగంలో చేసిన కృషి గాను ఆయనకు భారతీయ దళిత సాహత్య అకాడమీ న్యూఢిల్లీ వారిచే మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు అందుకున్నారు. వివరాలకు వెళితే మార్కండేయ చేనేత కార్మికుడు గా ఉంటూ, చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. చేనేత పరిశ్రమ లో ఉన్న చేనేతల కోసం " చేనేత సేవా కేంద్రం విజయవాడ" ఆధ్వర్యంలో చేనేత శిక్షణ పొంది, వారి ఆధ్వర్యంలో మగ్గం నేయడం లో చేనేత కార్మికులకు చీరాల, ధర్మవరం, అనంతపురం, మరియు కర్ణాటక రాష్ట్రంలోని కార్మికులకు శిక్షణ ఇచ్చారు. వీరి ద్వారా శిక్షణ పొందిన చేనేత కార్మికులు నైపుణ్యంతో తన వృత్తిని కొనసాగిస్తూ ఉన్నారు. ఇతను చేనేత కార్మిక యూనియన్ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి గా చేనేత పరిశ్రమ అభ్యున్నతికి కృషి చేస్తున్నారు. చేనేత అధికారులతోనూ, ప్రభుత్వం పెద్దలతో అనేక చేనేతకు సంబంధించిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చేనేతలకు ప్రధానమైన మార్కెటింగ్ అంశంపై ప్రభుత్వం వారు ఏర్పాటు చేసే ఎగ్జిబిషన్లకు చేనేత వస్త్రాలను తీసుకెళ్లి , చేనేత వస్త్రాల అమ్మకానికి దోహదపడుతున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. చేనేత కార్మికులు చేనేత నాయకులు ఆయనకి శుభాకాంక్షలు తెలియజేశారు.



# 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ'

**రాప్తాడు, మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గ కేంద్రం రాప్తాడు గ్రామంలో 2వరోజు 'బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంను పరిటా ల సునితమ్మ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా సునితమ్మ ప్రతి ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడును మళ్ళీ ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం గురించి ప్రజలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలసి పాల్గొన్నారు.



# సిపిఐ పోరాట ఫలితంగా ఏర్పడిన కాలనీకి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

**- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అనంతపురం రోడ్డులో ఉండు పోరాటం చేసి సాధించిన సిపిఐ కాలనీకి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సిపిఐ గుత్తి పట్టణ కమిటీ బృందం ఆధ్వర్యంలో పరిశీలన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి రాజు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సహాయ కార్యదర్శి రమేష్‌లు మాట్లాడుతూ గత 7సంవత్సరాల క్రితం సిపిఐ పార్టీ అనేక ఉద్యమాల ఫలితంగా 165 ఫ్లాట్ లను సాధించి పేద ప్రజలకు పంచడం జరిగింది. ఆనాటికి త్రాగడానికి నీరు ఇబ్బంది అని వీకే సుధీర్ రెడ్డి నేతృత్వాన బోరును ఏర్పాటు చేసుకోవడం జరిగింది. బోర్ ద్వారానే కొద్దివారకు దహం తీర్చుకుంటున్నారు. మున్సిపల్ అధికారులు గాని మునిసిపల్ ప్రజా ప్రతినిధులు గాని అటువైపు చూసిన పాపానికే పోలేదు. కాలనీ లో లైట్లు లేవు కనుక రాత్రివేళలా విషపురుగులు సంచరిస్తుంటే అక్కడ ఉన్న ప్రజలు పిక్కుబిక్కు నాని కాలం వెళ్లబుచ్చుతున్నారు. అదేవిధంగా రోడ్లు లేవు, మురికికాలవల్లేవు, త్రాగునీరు లేవు, వీధి దీపాలు లేవు, డోర్ నెంబర్లు లేవు, కాలని మాత్రం ఉంది. మరి వెంటనే అక్కడికి మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు కాలనీ ఉన్న ప్రజలకు వసతులు సమకూర్చాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుంది. లేని పక్షాన కాలనీ ప్రజలతో సిపిఐ పట్టణం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరిక చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి నాజీర్ గారు,రైతు సంఘము నాయకులు ఉమ్మర్ బాషా, సిపిఐ నాయకులు మాబు, రామకృష్ణ, ఒన్నూరప్ప, మహిళా సమైక్య అధ్యక్ష కార్యదర్శులు మమదా, మభుని కాలనీ ప్రజలు పాల్గొనడం జరిగింది.



# ఉపాధ్యాయుడు మల్లేష్‌పై అభాండాలను ఆపాలి

## - ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** వేతనాలు ఆలస్యంగా రావడం , సిపిఎస్ రద్దు ,పని ఒత్తిడి వంటి కారణాల చేత ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఉపాధ్యాయుడు మల్లేశ్ సమస్యను పరిష్కరించి తన లోపాలపై ఆత్మ విమర్శ చేసుకోకుండా మల్లేష్ పై అభాండాలు వేయడం ఆపాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వంపై మండిపడ్డారు. అనంతపురం జిల్లాకు చెందిన ఉపాధ్యాయుడు మల్లేష్ వేతనాలు ఆలస్యంగా రావడం వల్ల బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించకపోవడం, సిపిఎస్ రద్దు కాదన్న బాధ ,విపరీతమైన పని ఒత్తిడి కారణంగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని అయితే ప్రభుత్వం తన లోపాలను కప్పిపుచ్చుకోవడానికి అతని వ్యక్తిగత కారణాలను చూపడం భావ్యం కాదన్నారు. సమస్యలను తాళలేక మల్లేష్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడితే అతనిని పరామర్శించి సానుభూతిని తెలపాల్సిన ప్రభుత్వం, అతనిపై తప్పుడు కథనాలు ప్రచారం చేస్తూ మరింత మానసిక శోభకు గురి చేస్తున్నాయని ఆవేదన చెందారు. ప్రభుత్వం నియంతృత్వ ధోరణిని ప్రదర్శిస్తూ నిత్యం ఉపాధ్యాయులను వేధిస్తుండడం వాస్తవమని, మల్లేష్ లాంటి మరెందరో ఉపాధ్యాయులు ఇదేవిధంగా ఆవేదన చెందుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం కన్నులు తెరవాలని ఉపాధ్యాయులపై దుష్ప్రచారాలకు పాల్పడకుండా వారికి రావలసిన ఆర్థిక బకాయిలు, సిపిఎస్ రద్దు వంటి అంశాలను త్వరగతిన పరిష్కరించాలని ఆయన డిమాండు చేశారు.

# సెక్యూరిటీ సిబ్బంది ఆత్మహత్యాయత్నం

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డ్ గా పని చేస్తున్న అంజలి అనే మహిళా గార్డు మంగళవారం ఉదయం నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. సోమవారం రాత్రి నైట్ షిఫ్ట్ ముగించుకుని మంగళవారం ఉదయం డ్యూటీ దిగిన తర్వాత మనస్థాపనతో నిద్రమాత్రలు మింగి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. సీనియారిటీ ఉన్న తనకు సూపర్వైజర్ పోస్ట్ లేదనే మనస్థాపనతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు వారి తోటి ఉద్యోగులు తెలియజేశారు. దీంతో ఆమెను హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగానికి తరలించారు. ఆమె పరిస్థితి నిలకడగా ఉందని పరీక్షించిన వైద్యులు వెల్లడించారు. ఈ సంఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో రూ.2.40 లక్షల కోట్లు కేటాయించాలి

## - కేంద్ర బృందానికి సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ విజ్ఞప్తి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్లో 2.40 లక్షల కోట్లు విడుదల చేయాలని మంగళవారం జిల్లా కలెక్టరేట్లో కేంద్ర కరువు బృందం పంకజ్ యాదవ్, కలెక్టర్ గౌతమి కి సిపిఐ ఆధ్వర్యంలో ఆపార్టి జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శులు నారాయణస్వామి, మల్లికార్జున పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ అనంతపురము జిల్లాలో నష్టపోయిన పంటకు ఎకరాకు 30 వేలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. వాణిజ్య పంటలకు ఎకరాకు 50 వేలు, ఉద్యాన పంటలకు లక్ష రూపాయలు నష్టపరిహం చెల్లించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతులకున్న అన్ని రకాల అప్పులను రద్దు చేయాలన్నారు. వలసలను నివారించడానికి వెంటనే ఉపాధిహామీ కూలీలకు జాబ్కార్డులోని ప్రతి కూలీకి 200 రోజులు పని గ్యారంటీ దినాలు కల్పించాలి. కనీస వేతనం రూ 600లుగా నిర్ణయించాలన్నారు. వెంటనే పశుగ్రాస కేంద్రాలు ఏర్పాటు చేయాలి అని పేర్కొన్నారు. రైతుల వ్యవసాయ పంపుసెట్లు మీటర్లు బిగించకూడదు సాగునీటి ప్రాజెక్టులపై దృష్టిపెట్టాలన్నారు. 100% సబ్సిడీతో ప్రతి రైతుకు డ్రిప్ స్ప్రింక్లర్లు అందించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్ ఆయా ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ యువజన విభాగం రూరల్ మండల అధ్యక్షుడిని కలసిన అప్రా కమిటీ నాయకులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : వైసీపీ యువజన విభాగం అనంతపురం రూరల్ మండలం అధ్యక్షులు గా నియమితులైన కిరణ్ కుమార్ రెడ్డిని అప్రా కమిటీ గౌరవాధ్యక్షులు బిసిఆర్ దాస్ ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆప్రా కమిటీ నాయకులు మాట్లాడుతూ కిరణ్ కుమార్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని, కురుగుంట పంచాయతీలో పేద ప్రజలకు అండగా నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అప్రా కమిటీ నాయకులు రాయుడు, ఓబుళపతి, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగ వ్యతిరేక ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి

**- జనసేన జిల్లా అధ్యక్షులు అనంతపురము అర్బన్ ఇంచార్జ్ టి.సి.వరుణ్**

**- ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఉపాధ్యాయునికి పరామర్శ**





**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని జనసేన జిల్లా అధ్యక్షులు, అనంత అర్బన్ ఇంచార్జ్ టిసి వరుణ్ ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన నగరంలోనీ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బోయ మల్లేష్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఆత్మహత్యయత్నం కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హెచ్.డి.ఓ భీమసేన చారి వైద్యులను, కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని. టి.సి.వరుణ్ కోరారు. టి.సి.వరుణ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంటే సమాజంలో గౌరవం ఉండేదని.. కానీ వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత వారితో చేయరాని పనులు చేయిస్తూ అవమానపరిచారన్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజులు లోపే సిపిఎస్ రద్దు చేస్తానని ప్రకటించారన్నారు. కానీ నాలుగున్నర సంవత్సరాలైనా దాని ఊసే లేదు అన్నారు. మరోవైపు గతంలో ఒకటోవ తేదీ వచ్చే వేతనాలు ఇప్పుడు 15వ తేదీ వచ్చిన రావడంలేదన్నారు. ఇప్పటికైనా జగన్ రెడ్డి మేలుకొని ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలన్నారు. నిన్న జరిగిన విశాఖపట్నంలో జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్, నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు ప్రజల కోసం విశాఖ ట్రైకోడ్ జంక్షన్ తెరవాలని కోరితే ప్రభుత్వం ఆప్రజాస్వామీకంగా అరెస్టు చేస్తారా అని నిలదీశారు. వెంటనే ప్రభుత్వం విశాఖపట్నం ట్రైక్వాన్ సెంటర్ రహదారిని పునరుద్ధరించాలని. మరొక్కసారి జనసేన పార్టీ నాయకులను, జనసైనికులు, వీరమహిళలను అక్రమంగా అరెస్టులు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా సహాయ కార్యదర్శిలు అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, హుస్సేన్, దరాజ్ భాష, పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం

**- జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరాం రెడ్డి**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల జీవితాలతో చెలగాడు మాడుతుందని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి విమర్శించారు. ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించి అనంత సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉపాధ్యాయుడు బోయ మల్లేష్ ను జయరాం రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం ఉపాధ్యాయునికి అందించాలని కోరారు. ఎన్నికల ముందు పాదయాత్రలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తామని, మెరుగైన పిఆర్సి చెల్లిస్తా? అని ఎన్నికల ముందు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక... ప్రభుత్వ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించమని అడిగితే, ప్రభుత్వ ఉద్యోగులని వైసిపి ప్రభుత్వం అష్ట కష్టాలకు గురి చేస్తూ, సకాలంలో జీతాలు కూడా చెల్లించకుండా? అపహేళన చేస్తూ, ప్రజల్లో చులకన చేస్తోందని ధ్వజమెత్తారు. జనసేనబి టిడిపి కూటమి అధికారంలోకొస్తే ఉద్యోగుల, ఉపాధ్యాయులకు అండగా నిలుస్తుందనీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, లీగల్ సెల్ అధ్యక్షుడు మురళీకృష్ణ, మెరుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.



# తాడిపత్రి బాలికల జట్టు ఘనవిజయం

## - 52 పరుగుల తేడాతో విజయం

తాడిపత్రి మేజర్ న్యూస్ :

Apl -16 తాడిపత్రి బాలికల జట్టుమంగళవారం ఘనవిజయం. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో తాడిపత్రి జట్టు , కళ్యాణ్ దుర్గం జట్టు తలపడ్డాయి. మొదట టాస్ గెలిచి తాడిపత్రి జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది, బ్యాటింగ్ చేసిన తాడిపత్రి జట్టు 206 పరుగులు 8 కోల్పోయి 30 ఓవర్లు పూర్తైసరికి. తాడిపత్రి జట్టు లోని అభినయ 72 పరుగులు సాధించింది, శ్వేత శ్రీ 27 పరుగులు సాధించింది. కళ్యాణ్ దుర్గం జట్టు బ్యాటింగ్ చేసి 154 పరుగులు 9 వికెట్లు 30 ఓవర్లు పూర్తయిసరికి. బౌలర్ ప్రణీత 3 వికెట్లు సాధించింది. తనుశ్రీ 47 పరుగులు సాధించింది. తాడిపత్రి జట్టులోని బౌలర్ అభినయ 4వికెట్లు సాధించిగా సుహానా 2 వికెట్లు సాధించింది. తాడిపత్రి జట్టు 52 పరుగుల తేడాతో విజయం సాధించింది. తాడిపత్రి జట్టు విజయం సాధించినందుకు, ATL రామాంజనేయులు శ్రీవాణి హై స్కూల్ చైర్మన్ ఎం గంగాధర్ , శ్రీ వాణి హై స్కూల్, అబ్రహం ,శ్రీ సాయి చైతన్య కరస్పాండెంట్ లక్ష్మీ నరసింహ, సీనియర్ కోచ్ సాదిక్ వలి, RDT క్రికెట్ కోచ్ భార్గవ్ హర్షం వ్యక్తం చేశారు.



# వైసిపి యువ నాయకులు సానే హరినాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు

నల్లచెరువు, మేజర్ న్యూస్ :

నల్లచెరువు మండల వైఎస్ఆర్సిపి యువ నాయకులు సానే హరినాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు కదిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైసీపీ నాయకులు, కదిరి పట్టణ వైసీపీ నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు పెద్ద ఎత్తున తెలియజేశారు. నాయకుల మధ్యలో హరినాథ్ రెడ్డి కేక్ కట్ చేసి నాయకులు, కార్యక ర్తలకు పంచిపెట్టారు. తన పుట్టినరోజును ఘనంగా నిర్వహించిన వైసీపీ నాయకులు, అభిమానులకు ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు పేర్కొ న్నారు. మండలంలో వైఎస్ఆర్సిపి పురోభివృద్ధికి యువ నాయకులు హరినాథ్ రెడ్డి ఖుషి అమోఘ మని పలువురు నాయకులు కొనియా డారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయ కులు తులసి రెడ్డి, దినేష్ రెడ్డి, కృష్ణారెడ్డి, దాసరి శ్రీనాథ్ రెడ్డి, సాయినాథ్ రెడ్డి, సిద్ధార్థ రెడ్డి, సీతారా మిరెడ్డి, సంతోష్ రెడ్డి, రాకేష్ రెడ్డి, అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పారిశుధ్ధ్య పనులు

**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళ వారం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పారిశుధ్ధ్య పనులు చేపట్టారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేరుకుపోయిన చెత్తా చెదారం తోపాటు, పిచ్చి మొక్కలు ఉండ దంతో,దాంతో ప్రాథ మిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు, వైద్య సిబ్బంది తీవ్ర ఇబ్బం దులు పడేవారు. అంతేకాకుండా పిచ్చి మొక్కలు ఎపుగా పెరగడంతో విష పురుగులు బెడద ఎక్కువ కావడంతో ఇందుకు స్పందించిన వైద్యాధికారిణి మోన, అపర్ణ, సిహెచ్ఓ బాబా ఫక్రుద్దీన్ లు స్పందించి జెసిబి ద్వారా ఆసుపత్రి ఆవ రణమంతా చదును చేయడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రస్తు తం చూపులను ఆ కట్టుకుంటుంది. పరిశుద్ధ పనులు చేపట్టిన వైద్య సిబ్బందిని పలువురు అభినందించారు.



# బీసీలకు రాజకీయ అధికారంలో సముచిత స్థానం కల్పించాలి

ముదిగుబ్బ మేజర్ న్యూస్ : సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా వెన్నుపోటుకు గురి అవుతున్న బీసీ వర్గాలకు రాజకీయ అధికారంలో ప్రాధాన్యత పొందడానికి బీసీ లందరూ ఐక్యంగా నిలవాలని, ధర్మవరం నియోజకవర్గం సామాజికవేత్త గడ్డం రాజగోపాల్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని మలక వేమల క్రాస్ లోని గడ్డం రాజగోపాల్ స్వగృహంలో సత్యసాయి జిల్లా బీసీ నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడు తూ సమాజంలో బీసీలు అధిక శాతం జనాభా ఉన్న వారికి రాజకీయ రంగంలో సముచిత స్థానం లభించడం లేదన్నారు. అగ్రవర్ణాలకు ఓటు బ్యాంకుగా మాత్రమే మిగిలిపోతున్నారన్నారు. అగ్రవర్ణాల పల్లకి మోసే బోయలుగా నిలిచిపోవడం జరుగు తోందన్నారు.అన్ని రంగాలలో వెనుకబ డిన బీసీలు రాజకీయ అధికారంలో తమ వంతు ప్రాధాన్యత పొందడానికి అందరూ కలిసికృషి చేయాల న్నారు. బీసీలలో సరియైన ఐక్యత లేకపోవడం, మార్గద ర్శిగా నిలచే సరియైన నాయకత్వం లేకపో వడం, అగ్రవర్ణాల అడుగులకు మడు గులు ఒత్తడానికి పరిమితం కావడం వలన రాజకీయాలలో జనాభా నిష్పత్తికి తగిన స్థాయిలో ప్రాధా న్యత పొందలేని పరిస్థి తి నెలకొందన్నారు. బీసీలందరూ ఐక్యంగా నిలచి రాజకీయాలలో తగు ప్రాధాన్యత పొందేలా రాజకీయ పార్టీలపై ఒత్తిడి తేవాల న్నారు. ఓట్లు మనవి అధికారం వారిది అనే విధానం మార్చాల న్నారు. జనాభా నిష్పత్తి మేరకు రాజకీ యాలలో తగు ప్రాధా న్యత కల్పించేలా పోరాటాలు చేయాలని అన్నారు. బీసీల సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తున్న రాజగోపాల్ ను ఈ సందర్భంగా వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థా యి బీసీ నాయకులు సామకోటి ఆదినారా యణ, కొట్టాల శ్రీరాము లు, నాయకులు పాల్గొన్నారు.



# మైనార్టీలలోకి వైసీపీ సంక్షేమ పథకాలను తీసుకువెళ్లండి

అనంత నేతలకు సజ్జల సూచన

అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్ : వైసీపీ పాలనలో మైనార్టీలకు చేకూరిన మేలును ముస్లిం మైనారిటీలలోకి విస్తృతంగా తీసుకు వెళ్లాలని అనంతపురం జిల్లా వైసీపీ మైనార్టీ విభాగం నేతలకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. విజయవాడలో వైసీపీ మైనార్టీ విభాగం నేతలలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్,మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైపుల్లా బేగ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో మైనార్టీ లలో పార్టీ బలోపేతం చేసే దిశగా చేపడుతున్న లిహర్ దిల్ మే వైఎస్సార్ – హమ్ సబ్ జగన్ కే సాత్‌లి కార్యక్రమం చేపట్టిన తీరు,మైనార్టీ నేతలు తీసుకువచ్చిన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ఆయా సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఇదే సందర్భంలో గతంలో ఎన్నడూ లేని రీతిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముస్లిం మైనారిటీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడంతోపాటు సంక్షేమ పథకాలలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయా అంశాలను జిల్లా పరిధిలోని అన్ని మసీదులకు తీసుకువెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలోని కళ్యాణదుర్గం పర్యటనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వచ్చిన సమయంలో ముస్లింలలోని పటాన్, మొగల్, సయ్యద్ లను బిసి ఈ జాబితాలో చేర్చాలని కోరడం జరిగిందని, మీ ద్వారా మరోసారి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని సజ్జల రామకృష్ణారెడ్డి దృష్టికి సైపుల్లా బేగ్ కోరారు . ఈ సందర్భంగా పలు అంశాలకు వారి చర్చించారు.



# రెండో రోజుకుచేరిన జీపు జాత

## – విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

## – ఐక్య విద్యార్థి సంఘం

ధర్మవరం, మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లాలో విద్యార్థుల సమస్యల పరిష్కారమే ద్యేయంగా ముందుకు వెళుతున్నామని ఐక్య విద్యార్థి సంఘం నాయకులు పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోరుతూ చేపట్టిన జీపు జాత మంగళవారం ధర్మవరం చేరుకుంది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికై జీపు జాత ధర్మవరంలో ఉన్న బాలికల జూనియర్ కళాశాలకు వెళ్లి అక్కడ సమస్యలు తెలుసుకొని మధ్యాహ్నం అక్కడ నుండి చిన్ని కొత్తపల్లి స్కూల్ లో విద్యార్థులు ముఖాముఖి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. అనంతరం చెన్నే కొత్తపల్లిలోని బీసీ హాస్టల్ మరియు ఎస్సీ హాస్టల్ ని సందర్శించి అక్కడున్న పరిస్థితులను పరిశీలించడం జరిగింది. ఆ తర్వాత సాయంకాలం పెనుగొండ బీసీ హాస్టల్ కు చేరుకోవడం జరిగింది. సత్య సాయి జిల్లాకు ప్రత్యేక యూనివర్సిటీ చేయాలి. అదేవిధంగా జిల్లాలో ఉన్న ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యల గురించి తెలుసుకోవడానికి ఈ జీవితం నిర్వహించడం జరుగుతున్నది ప్రధానంగా నిన్న ఈరోజు సందర్శించిన హాస్టల్లో విద్యార్థులు వారికి తినే ఆహారం సరిగ్గా లేవు, మీరు సక్రమంగా అమలు చేయలేదని మరియు టాలెంట్స్ చాలామంది విద్యార్థులు చెప్పడం జరిగింది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టేవారని కానీ ఈ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఆ పథకాన్ని నిలిపివేశారని .దాంతో చాలామంది పేద విద్యార్థులు మధ్యాహ్నం పూట పస్తుల నుండి చదువుకోవాల్సిన పరిస్థితి



ఏర్పడిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. ఇంకా నెల రోజులు పడుతుంది జిల్లాలో ఉన్న సమస్యలన్నీ కూడా తెలుసుకొని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అప్పటికి పరిష్కరించకపోతే భవిష్యత్తులో విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని తెలుస్తుస్తున్నాము. అదేవిధంగా రేపు ఉదయం పెనుగొండలో ఉన్నటువంటి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మరియు జూనియర్ కళాశాలలో వెళ్లి అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకోవడం జరుగుతుంది అనంతరం మడకశిరకు వెళ్తామని వారు చెప్పారు .ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎ జిల్లా అధ్యక్షులు నరసింహ, ఏఐఎస్బిజిల్లా కార్యదర్శి, పోతలయ్య, ఏఐఎస్బి జిల్లా అధ్యక్షులు జగదీశ్, ఆర్ఎస్వైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అరుణ్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి నిరంజన్, ఈ జీపు జాత కి మద్దతుగా ఏఐఎఫ్బి జిల్లా ఇంచార్జి నీడిమామిడి విష్ణు నారాయణ, పిఎస్ యు రాష్టం అధ్యక్షులు నరేంద్ర, ఎన్ ఎస్ యు ఐ పట్టణం అధ్యక్షులు చైతన్య, పిడిఎస్ యూ నాయకులు సుకృత్,మరియు విద్యార్థి సంఘాతో నేరుగా విద్యార్థుల దగ్గరకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని వాటిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందనీ వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు విద్యార్థులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను మరిచారా..? జగన్

## – మాజీ ఎమ్మెల్యే ఈరన్న



**మడకశిర మేజర్ న్యూస్ :** అక్క చెల్లెళ్లమ్మలు నా అంగన్వాడీ వర్కర్లు , హెల్పర్లు తెలంగాణా కంటే భిన్నంగా వేతనాలు చెల్లిస్తానన్న జగన్ హామీని అమలుచేయడంలో జాప్య మందుకు అని మాజీ ఎమ్మెల్యే ఈరన్న మండి పడ్డారు. దీర్ఘకాలంగా తాము ఎదుర్కోంటున్న సమాన పనికి సమావేతనం తదితర సమస్యల పరిష్కారం కోరుతూ మంగళవారం పట్టణంలో ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు నిరవధిక సమ్మె చేపట్టారు. అంగన్ వాడిలు చేపట్టిన న్యాయపరమైన సమ్మెకు మాజీ ఎమ్మెల్యే ఈ రన్న సంఘీ భావం తెలుపుతూ దీక్షలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటి ఇవ్వాలని, గత ఆరు నెలల నుండి పెండింగ్లో పెట్టిన అంగన్ వాడి సెంటర్ అద్దెలు, టిఏ బిల్లులు తక్షణం చెల్లించాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఆయాల ప్రమోషన్ల విషయంలో వయోపరిమితి 50 సంవత్స రాలకు పెంచి, రాజకీయ జోక్యాన్ని నివారించాలనితెలిపారు.మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు, ప్రమోషన్లు కల్పించాల్సిన అవసరం వుందన్నారు. ప్రభుత్వం ఉద్యోగులతో సమానంగా వేతనాలు అందించక పోయినా ఫేస్ రికగ్నైజేషన్ యాప్ పెట్టడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే ఈ విధానం రద్దుచేయాలన్నారు. సర్వీసులోఉండిచనిపోయిన అంగన్వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, బీమా అమలు చేయాలని సూచించారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించడంతో పాటు వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని అంగన్ వాడిల డిమాండ్ న్యాయ పరమైయిందే అన్నారు. ఈ సమస్యలను పరిష్కరిం చండంటూ గదిచిన నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వానికి మొరపెట్టుకున్న నాంచుడు దొరణిని అవలంభిస్తూ, చర్చల పేరుతో కాలయాపన తప్ప సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం విమర్శించారు. నవరత్నాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అందరికీ బటన్ నొక్కడం తప్ప అంగన్వాడీ గుండు సున్నాపెడుతున్నదని వంగ్యాస్త్రాలుసంధించారు.అన్నారు. అంగన్ వాడీలు చేపట్టిన దీక్షకు సిపిఎం నాయకులురామాంజినేయులు, కృష్టప్ప, రమేష్, నరేష్, శివ, రమేష్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

రాయదుర్గం టౌన్ న్యూస్ :ఎన్ ఎం యు ఏ రాష్ట్ర కమిటీ 59 సమస్యల పై రెండు రోజులు ధర్నా పిలుపునిచ్చారు. రాష్ట్ర యకత్వం పిలుపు మేరకు రాయదుర్గం డిపో వద్ద మంగళవారం మొదటిరోజు ఉదయం 5 గంటల మొదటి డ్యూటీ నుండి ఎన్ ఎం యు ఏ ఉద్యోగులు ఎర్రబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలియజేస్తూ ఉదయం 11 గంటలకు డిపో గేటు దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అసిస్టెంట్ సెక్రటరీ ఎస్. నాగరాజు , జోనల్ జాయింట్ సెక్రెటరీ ఎం. నాగరాజు , డిపో అధ్యక్ష ,కార్యదర్శులు హెచ్.తిప్పేస్వామి, టి ఎస్ కే జిలాన్, గ్యారేజ్ అధ్యక్ష, కార్యదర్శులు దూద్ పేరా ,సతీష్ కుమార్ పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ ప్రైవేటుకు దీటుగా ప్రయాణికులను ఆకర్షించే విధంగా 3000 కొత్త బస్సులు కొనాలని డిమాండ్ చేశారు. ఈపీఎఫ్–95 మరియు సిపిఎస్ పై ఆప్షన్స్ నిలుపుదల చేసి ఉద్యోగి ఎప్పుడైనా ఆప్షన్స్ ఇచ్చుకునే వెసులబాటు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిసిఎస్ డెలిగేట్ ఈ.నాగరాజు, సీనియర్ అసిస్టెంట్ పి.జగదీష్, అదనపు కార్యదర్శులు .రమేష్,. తిమ్మరాజు, బాలాజీ నాయక్, యోగేంద్ర కుమార్, చంద్రశేఖర్, జయ ప్రకాశ్, సత్తార్ ఖాన్, మస్తాన్, విజయ్ కుమార్, నఫీస్, అనిల్ కుమార్, వన్నూరు స్వామి, అజయ్ బాబు, మాలిక్ భాష ,మైలారప్ప, హెచ్. నాగరాజు, బి.ఎర్రిస్వామి, ఎం. గోవిందప్ప, ఎం.నాగరాజు, ఈశ్వర్ రెడ్డి, రామాంజనేయులు, వలి,. నాగరాజు ,బి.ఆర్. ఆంజనేయులు, తదితర నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.



# వైసీపీ యువజన విభాగం రూరల్ మండల కన్వీనర్‌ను కలిసిన అప్రా కమిటీ నాయకులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : వైసీపీ యువజన విభాగం అనంతపురం రూరల్ మండలం కన్వీనర్ గా నియమితులైన కిరణ్ కుమార్ రెడ్డిని అప్రా కమిటీ గౌరవాధ్యక్షులు బిసిఆర్ దాస్ ఆధ్వర్యంలో మంగళవారం పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆప్రా కమిటీ నాయకులు మాట్లాడుతూ కిరణ్ కుమార్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అప్రా కమిటీ నాయకులు రాయుడు, ఓబుళపతి, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించే విధానాన్ని రద్దు చేయాలి



రాయదుర్గం టౌన్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తూ మోటర్లకు మీటర్లు బిగించే విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ నాయకులు విద్యుత్ శాఖ డిఈకి మంగళవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నాగార్జున మాట్లాడుతూ అధికార బిజెపి ప్రభుత్వం విద్యుత్ రంగ సంస్కరణలతో అత్యంత వేగంగా అమలు చేస్తూ ముందుకు సాగుతుందని, 2021 కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వినాశకర రైతు నల్ల చట్టాలను వెనక్కు తీసుకుందన్నారు. విద్యుత్ విషయంలో తిరగబడతారని తెలిసి విద్యుత్ సవరణ బిల్లును అమలు చేయనని హామీ ఇచ్చారన్నారు.దొడ్డిగారిన ఆ విధానాలను అమల్లోకి తెచ్చారు. దీనివల్ల రైతులకు ఏ మాత్రం మంచి జరగదు అసలు ఒరిగేది ఏమి లేదన్నారు. వెంటనే ఈ విధానాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి గురుస్వామి, రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పే స్వామి నరసింహులు. తదితరులు పాల్గొన్నారు.

## సెలవు రోజుల్లో అనంత సంకల్పం కార్యక్రమాన్ని మినహాయించాలి – ఏపీటీఎఫ్



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంత సంకల్పం కార్యక్రమం అమలును ఆదివారాలలో, ప్రభుత్వ సెలవు దినములలో మినహాయించావలసిందిగా విద్యాశాఖ ఏడి కృష్ణయ్యకు ఏపీటీఎఫ్ నాయకులు మంగళవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల కోసం డిసీఈబి ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన అనంత సంకల్పం కార్యక్రమం వంద రోజులల్లో ఆదివారం, సెలవు దినాలల్లో పనిచేయాలని ఉత్తర్వులలో పేర్కొన్నారు. కావున సెలవు దినాలల్లో మినహాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సిరాజుద్దీన్,రాష్ట్ర కౌన్సెలర్ వెంకట రమణ, పామిడి మండల ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు నాయకులు సూర్యనారాయణ పాల్గొన్నారు.

## ఎంఈఎఫ్ నగర నూతన కమిటీ కమిటీ ఎన్నిక







అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :మాదిగ ఉద్యోగుల సమాఖ్య అనంతపురం నగర కమిటీని మంగళవారం జిల్లా కార్యాలయంలో జరిగిన నగర కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎం ఈ ఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ హాజరు కాగా , అతిథులుగా ఎం ఈ ఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్లప్ప గారి గంగాధర్, జాతీయ కార్యవర్గ సభ్యుడు సాకే అమర్ నాథ్ పాల్గొన్నారు. ఎన్నికల పరిశీలకునిగా ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్ వ్యవహరించారు. ఈ సమావేశంలో మాదిగ ఉద్యోగుల సమస్యలపై చర్చించి అనంతరం నగర నూతన కమిటీని ఎన్నుకున్నారు. నగర గౌరవాధ్యక్షులుగా మద్దిలేటి, అధ్యక్షులుగా మీసాల నాగభూషణ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బి ఎం రాయుడు, ప్రధాన కార్యదర్శిగా కొడవండ్ల నారాయణ స్వామి, అదనపు ప్రధాన కార్యదర్శిగా బి.హరికృష్ణ, కోశాధికారిగా ఎ.కిష్టప్పలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ నాయత్వములో త్వరలోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధిస్తామని అన్నారు. అనంతపురం నగరంలో ఎం ఈ ఎఫ్ ను మరింత బలోపేతం చేస్తామని అన్నారు. మాదిగ ఉద్యోగుల శాఖాపరమైన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు.

## ప్రమాద బాధితునికి తారక్ చేయూత ట్రస్ట్ ఆర్థిక సహాయం



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని రాంనగర్లో చింత రమణదాస్ కుమారుడు ధర్మతేజ ఆడుకుంటూ ప్రమాదవశాత్తు విద్యుత్ తీగల తగిలి తీవ్ర గాయాల పాలై ప్రస్తుతం బెంగళూరు హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా తండ్రి సోమవారం సోషల్ మీడియాలో తన బాధను వెలిబుచ్చుకుంటూ, కుమారుడు బతకాలి అంటే దాదాపు 8లక్షల వరకు ఖర్చు అవుతుందని తన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సోషల్ మీడియా ద్వారా పలువురు దాతలు, శ్రేయోభిలాషులు, పట్టణ స్నేహితులు వారికి తోచిన సహాయాన్ని ఫోన్పే ద్వారా అందజేశారు. సోషల్ మీడియా ద్వారా తారక్ చేయుత ట్రస్ట్ అధ్యక్షుడు రామాంజనేయులు ఈ సమాచారాన్ని తెలుసుకొని తన వంతుగా ట్రస్ట్ తరపున 50వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. స్నేహితులు, దాతలు, ట్రస్టు సభ్యుల ద్వారా ఈ విరాళాన్ని బాధిత కుటుంబానికి అందజేయడం నాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని, మానవతా విలువలు పెరిగేలా ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలను అందించినప్పుడే, ధర్మతేజ ప్రాణం నిలబడుతుందని, పేద వాళ్ళని ఆదుకొనుటలో అందరి సహాయ సహకారాలు ఎంతో అవసరం ఉంటుందని తెలిపారు. అనంతరం చింత రమణదాస్ కుటుంబం తారక్ చేయూత ట్రస్ట్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తారక్ చేయుట ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.